## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:197 | మంగళవారం ఫిబ్రవరి 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!



**టెక్నాలజీ మన పనిని సులభం చేస్తుంది; దానికి బానిసలుగా మారకూడదు**

**ప్రేరణ, క్రమశిక్షణ రెండూ అవసరం -- ఒకటి లేకపోతే ఫలితం ఉండదు**

టెక్నాలజీ మనం పనిచేసే విధానాన్ని మారుస్తుందని, దాన్ని అర్థం చేసుకుని అవసరానికి తగినట్లుగా వినియోగించుకోవాలని ప్రధాని మోదీ తెలిపారు. అంతేగానీ, సాంకేతికతనే మిమ్మల్ని బానిసలుగా మార్చుకునే పరిస్థితికి వెళ్లొద్దని సూచించారు. 'పరీక్షా పే చర్చ' రెండో ఎడిషన్‌లో భాగంగా పలువురు విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతికి సంబంధించి వారికి విలువైన సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలు తీర్చారు.

2లో

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?



2లో

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం



2లో

# రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

- పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- 12 ఏళ్ల బిజెపి పాలన, పదేళ్ల బిఆర్ఎస్ పాలన చూడండి
- రాష్ట్రంలో అనేక పథకాలతో అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టాం
- మోడీకి మున్సిపల్ ఎన్నికలకు సంబంధం ఏమిటో
- తెలంగాణ రూపాయి ఇస్తే..42 పైసలే వాపస్ వస్తున్నాయి
- ఉత్తరాది బీహార్, యూపిలతో పోలిస్తే దారుణమైన పరిస్థితి
- దక్షిణాది రాష్ట్రాలపై కక్షగట్టిన ప్రధాని మోడీ
- దక్షిణాది సొమ్ముతో ఉత్తరాది రాష్ట్రాలకు సోకు
- ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఏం చేస్తున్నట్లు



మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ఓటేయాలని, దీంతో మున్సిపాలిటీల్లో అభివృద్ధికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన, 12 ఏళ్ల మోడీ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుని అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన వేళ సిఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు మోడీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. మోడీ ముఖం చూసి ఓటేయమని బిజెపి అడగడాన్ని ఎద్దేవా చేశారు. బిజెపి అధ్యక్షుడు ప్రచారంలో పాల్గొన్నా రాస్ట్రానికి ఒక్క పైసా ఉపయోగం లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా నిలుస్తూ భారీగా పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి దక్కాల్సిన వాటాలో తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపు చూస్తూ ఉత్తరాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దపీట వేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా పన్నుల పునఃపంపిణీలో కేంద్రం అనుసరిస్తున్న తీరును ఆయన గణాంకాలతో సహా ఎండగట్టారు. తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న ప్రతి రూపాయికి ప్రతిఫలంగా రాష్ట్రానికి కేవలం 42 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని, ఇది రాష్ట్ర ప్రయోజనాలపై గొడ్డలి పెట్టు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర పన్నుల వాటా పంపిణీలో ఉత్తరాది రాష్ట్రాలకు అందుతున్న నిధులపై సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రానికి నుంచి నిధులను సేకరించి, ఇతర రాష్ట్రాలకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు.

2లో

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు



- ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి
- అప్పుడే ఆశించిన ఫలితాలను సాధిస్తాం
- అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ కీలక సూచనలు

క్షేత్రస్థాయిలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించవద్దని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి అధికారి వరకు ఎవరికి వారు సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని చెప్పారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన వివిధ శాఖల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పవన్ పాల్గొని మాట్లాడారు. 2లో

## శ్రీశైలంలో శివదీక్ష భక్తుల నిరసన



శ్రీశైలం: శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయం వద్ద శివదీక్ష భక్తులు నిరసనకు దిగారు. స్పర్శ దర్శనానికి ఆలస్యమవుతోందని ఆరోపించారు. ఆలయ పరిధిలోని కృష్ణదేవరాయ క్యూలైన్లు విరగ్గొట్టి చొచ్చుకెళ్లారు. కృష్ణదేవరాయ గోపురం నుంచి వందలాదిగా దూసుకొచ్చారు. పుష్కరిణి వైపు గేట్లు ఎక్కి ఆలయంలోకి వస్తున్నారు. శివదీక్ష భక్తులను కట్టడి చేయలేక ఆలయ భద్రతా సిబ్బంది, పోలీసులు చేతులెత్తేశారు. పుష్కరిణి వైపు పోలీసు బందోబస్తు, తగిన ఏర్పాట్లను అధికారులు చేయకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

**రాజకీయాలు కాదు..అభివృద్ధి ముఖ్యం**
**ఎన్నికల ప్రచార సభలో డిప్యూటి సిఎం భట్టి**



2లో

మధిర పట్టణ రూపురేఖలను పూర్తిగా మార్చే బాధ్యత తనదేనని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిరలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ తరహాలో మోడరన్ మహాప్రస్థానం శ్మశానవాటిక నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నా మని తెలిపారు. మధిరకు కావాల్సింది రాజకీయాలు కాదని, కేవలం అభివృద్ధి మాత్రమేనని భట్టి విక్రమార్క ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలోని మధిర మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క భారీ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మధిర పట్టణ అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత 10 సంవత్సరాలుగా మధిర మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు.

## ఏపి అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న కీలక నిర్ణయం

- విద్యార్థులు సభాసమావేశాలు వీక్షించేలా ఏర్పటు
- ఫోన్ లేదా ఇ మెయిల్ ద్వారా విద్యాసంస్థలు సంప్రదించాలి



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.. అసెంబ్లీ సమావేశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా అసెంబ్లీ సభలో వీక్షించుకునే అవకాశం కల్పించనున్నారు. అసెంబ్లీ జరిగే ప్రతి రోజు విద్యార్థులు సభ సమావేశాలను ప్రత్యక్షంగా చూడగలుగుతారు. చట్టసభల పట్ల విద్యార్థులలో అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నారు.. ఇందుకు సంబంధించి స్కూల్స్, కాలేజీలు తమ విద్యార్థులను తరలించేందుకు ముందుగా అసెంబ్లీ కార్యాలయానికి ఈ–మెయిల్ ద్వారా సంప్రదించాలని సూచించారు.. అసెంబ్లీ సమావేశాలను టీవీల్లో చూడడం కాదు.. అసెంబ్లీకి వెళ్లి.. ప్రత్యక్షంగా మన సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష నేతలు ఎక్కడ కూర్చుంటారు.. స్పీకర్ ఎటువైపు ఉంటారు? అసెంబ్లీలో సెక్యూరిటీ ఏంటి? అక్కడ ఉండే ఇతర సదుపాయాలు ఏంటని ప్రత్యక్షంగా చూడడం.. తెలుసుకోవడం ఎవరికైనా ఇష్టమే.. అలాంటి అవకాశం విద్యార్థులకే వస్తే.. ఎగిరి గంతేస్తారు.. అందుకే ఈ అవకాశం కల్పించాలని స్పీకర్ నిర్ణయించారు. అయితే, బ్జడెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఒక్కో బ్యాచ్‌లో 30 మంది విద్యార్థులు.. 45 నిమిషాల పాటు అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఉంటుందని వెల్లడించారు.. వివరాల కోసం ఆసక్తి ఉన్న స్కూల్/కాలేజీలు 0863–2449184, 0863–2449185 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సూచించారు..

## మడకశిరలో చిరుత సంచారం.. గ్రామస్థుల ఆందోళన



మడకశిర: రాజమహేంద్రవరంలో పెద్దపులి ఘటన మరవకముందే.. శ్రీసత్యసాయి జిల్లాలో చిరుత కలకలం సృష్టిస్తోంది. మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పరిసరాల్లో చిరుత సంచారంతో గ్రామస్థులు, రైతులు భయాందోళన చెందుతున్నారు. ఓ పొలం వద్ద చిరుత వేటాడిన జింక కళేబరం కనిపించింది. వెంటనే ఓ రైతు.. అటవీ శాఖ అధికారులకు ఈమేరకు సమాచారం అందించారు. దీంతో వారు ఆ ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చిరుత ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. అనంతరం జింక కళేబరాన్ని దహనం చేశారు. ఎల్లోటి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి మధ్యలోని అటవీ ప్రాంతంలో కొన్ని రోజుల క్రితం మేక, కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. ఇప్పుడు జింక కళేబరం లభ్యం కావడం ఆందోళన కలిగిస్తోందని స్థానికులు తెలిపారు. ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

- ఫోరెన్సిక్ అగ్నిప్రమాదం ఓ కుట్ర
- ప్రచారంలో సిఎం రేవంత్‌పై కెటిఆర్ ఆరోపణలు



2లో

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు



2లో

రాజమహేంద్రవరం: మురికి వ్యాఖ్యల కేసులో అరెస్టై రాజమహేంద్రవరం జైల్లో ఉన్న వైకాపా నేత అంబటి రాంబాబును గుంటూరు తరలించారు. పీటీ వారెంట్‌పై గుంటూరు కోర్టుకు పోలీసులు ఆయన్ను తీసుకెళ్లారు. వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా ఆందోళన సందర్భంగా

## 'జీహెచ్ఎంసీ' స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం.. మేయర్‌కు సన్మానం




హైదరాబాద్: నగర కార్పొరేటర్లు, అధికారుల సమష్టి కృషితో ఐదేళ్లలో నగరాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. తన పదవి కాలంలో కమిషనర్, అధికారులు అందించిన సహకారాన్ని మరువలేనని చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ చివరి సమావేశం నిర్వహించారు. ఎజెండా అంశాల్లోని 9 ప్రతిపాదనలకు, 11 అదనపు అంశాలకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.
ఇటీవల అహ్మదాబాద్, రాజ్‌కోట్ పురపాలక సంఘాల్లో మేయర్ ఆధ్వర్యంలో పర్యటించిన కార్పొరేటర్ల బృందం.. అక్కడ గుర్తించిన ఉత్తమ విధానాలతో కూడిన సమగ్ర అధ్యయన నివేదికను కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు అందజేసింది. స్టాండింగ్ కమిటీ ఆమోదించిన పనులు పూర్తి చేస్తామని కర్ణన్ తెలిపారు. కార్పొరేటర్లు లేవనెత్తిన ప్రజా సమస్యలను చాలా వరకు పరిష్కరించామని వెల్లడించారు. ఈ సందర్భంగా మేయర్ పదవీకాలం పూర్తి కావడంతో విజయలక్ష్మిని ఆమె ఛాంబర్‌లో సన్మానించారు.

## రెండేళ్లలో అమరావతి నుంచి క్వాంటం కంప్యూటర్లు: సీఎం చంద్రబాబు



అమరావతి: ప్రభుత్వ పథకాలను అట్టడుగు వర్గాలకు కూడా చేరవేయాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వర్చువల్‌గా పాల్గొన్నారు.
జీఎస్‌డీపీ వృద్ధిరేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాలు, పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖలు, రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు, పీపీపీ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం సమీక్షించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో భాగంగా సాంకేతికతతో పాటు అవేర్, డేటా లీక్, పాలనలో ఏఐ టూల్స్ వినియోగం, కేంద్ర ప్రాయోజిత పథకాల యాక్షన్ ప్లాన్, యువతకు నైపుణ్యాభివృద్ధి, వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ విధానం అమలుపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివిధ అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. "గతంలో జిల్లా కలెక్టర్ల సదస్సులు నిర్వహించేవారు కాదు.. ఇప్పుడు మూడునెలలకోసారి నిర్వహిస్తున్నాం. ప్రతినెలా రెండుసార్లు మంత్రివర్గ భేటీ జరుగుతోంది. నెలవారీగా అధికారులు సమీక్ష చేసుకోవాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఇన్‌ఛార్జ్ మంత్రులు సమర్థంగా పనిచేయాలి. ప్రపంచం గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ వైపు వెళ్తోంది. అమరావతి కేంద్రంగా క్వాంటం కంప్యూటింగ్‌కు శంకుస్థాపన చేశాం. రెండేళ్లలో ఇక్కడి నుంచి క్వాంటం కంప్యూటర్లు తయారవుతాయి. మనమే ప్రపంచానికి క్వాంటం కంప్యూటర్లు అందిస్తాం. ఏఐ, క్వాంటం కంప్యూటర్లు, డేటా సెంటర్లతో పెనుమార్పులు వస్తాయి"అని సీఎం అన్నారు. వివిధ శాఖల వారీగా పురోగతిని అధికారులు సీఎంకు వివరించారు.

## సుకుమామిడి-గుడిసెకు ట్రెక్కింగ్ మార్గం!



ఎత్తయిన కొండలపై విశాలమైన స్థలం... కొండల చుట్టూ పచ్చదనంతో నిండిన లోయలు.. అదే పేరెన్నికగన్న పర్యాటక ప్రాంతం.. గుడిసె. అక్కడ క్యాంప్‌ఫైర్ వేసుకొని సూర్యోదయాన్ని చూడటం వర్ణించలేని గొప్పఅనుభూతి. అలాంటి ఈ ప్రాంతం ట్రెక్కింగ్ చేసే సాహసికులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతోంది. చింతూరు అటవీ డివిజన్ లక్కవరం రేంజ్ (మోతుగూడెం)పరిధిలోని సుకుమామిడి నుంచి గుడిసెకు అధికారులు ట్రెక్కింగ్ మార్గం అన్వేషించారు. సర్వే చేసి, అమలు కోసం అటవీ శాఖ ఉన్నతాధికారులకు ప్రతిపాదించారు. అనుమతులు రాగానే చింతూరు మండలం సుకుమామిడి నుంచి మారేడుమిల్లి మండలం గుడిసె వరకు ట్రెక్కింగ్ కోసం 5 మీటర్ల వెడల్పుతో మార్గం అందుబాటులోకి వచ్చే వీలుంది.

### 7 గంటల ట్రెక్కింగ్

లక్కవరం అటవీ రేంజ్ అటవీ క్షేత్రాధికారి గవిరెడ్డి వెంకటనానాజీతో కూడిన ఏడుగురు సభ్యుల బృందం 3 నెలల కిందట మోతుగూడెం సమీపంలోని సుకుమామిడి పెద్దగుంపు నుంచి గుడిసెకు ట్రెక్కింగ్ మార్గాన్ని సర్వే చేశారు. ఈ బృందం ఏడు కొండలను 10 కి.మీ. మేర 60 డిగ్రీలు, 2 కి.మీ. మేర 90 డిగ్రీల కోణంలో ఎక్కారు. ఇందుకు 7 గంటల సమయం పట్టింది. ఇక్కడి కొండలు సముద్ర మట్టానికి 1,200 అడుగుల ఎత్తులో ఉండటంతో ఇంత సమయం తీసుకుంది. ఇలాంటి పరిస్థితులు ట్రెక్కింగ్ చేసే వారిని ఉత్సాహపరుస్తాయని వెంకటనానాజీ తెలిపారు. ప్రస్తుతం మోతుగూడెం నుంచి గుడిసెకు వాహనాలపై చేరాలంటే 100 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోంది. అదే ట్రెక్కింగ్‌కు అనుమతులు వస్తే పర్యాటకులు తూర్పు కనుమలను సరికొత్తగా చూడొచ్చని ఈ ప్రయత్నం చేశామన్నారు. ట్రెక్కింగ్ చేసే పర్యాటకులకు కొంత రుసుము తీసుకొని భోజనం, ఫైర్ క్యాంపింగ్, గైడ్ వంటి ఏర్పాట్లూ చేయనున్నట్లు ప్రతిపాదనలు చేశామన్నారు.

## మధిరను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా

మొదటిపేజీ తరువాయి
ప్రజల ఆశీస్సులు, సహకారంతో మధిర మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థుల గెలుపు రాజకీయాల కోసం కాదని.. అభివృద్ధి కోసమే అని చెప్పారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్-టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. డబ్బు ప్రధానం కాదని.. అభివృద్ధే ప్రధానమని, వ్యక్తులకన్నా వ్యవస్థలే ముఖ్యమని డిప్యూటీ సీఎం వివరించారు. మధిర మున్సిపాలిటీని రాష్ట్రానికి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఏ అవసరం ఉన్నా ప్రజలందరికీ అండగా నిలుస్తానని చెప్పారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరూ మధిర అభివృద్ధిపై తమ ఆలోచనలు పంచుకోవాలని కోరారు. మహిళలను వడ్డీలేని రుణాలతో స్వయం ఉపాధి వ్యాపారస్తులుగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఓటకు నోటు సాక్ష్యాలు దగ్ధం

మొదటిపేజీ తరువాయి
నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదం లో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదన్ి÷ర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు.

## గుంటూరుకు వైకాపా నేత అంబటి రాంబాబు తరలింపు

మొదటిపేజీ తరువాయి
పోలీసులతో అంబటి రాంబాబు దురుసుగా ప్రవర్తించారని గతంలో కేసు నమోదైంది. గతేడాది నవంబర్ 12న జరిగిన ఘటనపై పట్టాభిపురం పోలీసులు కేసు నమోదుచేశారు. ఈ కేసులో విచారణ కోసం అంబటిని రాజమహేంద్రవరం నుంచి గుంటూరు తరలించారు. సీఎంను దూషించిన కేసులో అంబటి రాంబాబు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. మరోవైపు ఆయన బెయిల్ పిటిషన్, పోలీసుల కస్టడీ పిటిషన్‌పైనా కోర్టులో విచారణ జరగనుంది.

## రెండేళ్ల అభివృద్ధిని చూసి ఓటేయండి

మొదటిపేజీ తరువాయి



ఉత్తరప్రదేశ్ రూపాయి పన్ను చెల్లిస్తే కేంద్రం ఆ రాష్ట్రానికి 2 రూపాయలు తిరిగి ఇస్తోందని, ఇక బీహార్ విషయానికొస్తే రూపాయికి బదులుగా ఏకంగా 6 రూపాయలు నిధులుగా వెళున్నాయని ఆయన వివరించారు. ఈ స్థాయి వివక్షపై తెలంగాణ నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడైనా పార్లమెంట్‌లో నోరు మెదిపారా అని ఆయన నిలదీశారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు తెలంగాణకు మీరు చేసిన మేలేమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పైకి విమర్శలు చేసుకుంటున్నప్పటికీ, లోపల మాత్రం ఆ రెండు పార్టీలు ఒక్కటేనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ప్రవేశపెట్టిన వివాదాస్పద రైతు వ్యతిరేక చట్టాలకు బీఆర్ఎస్ బేషరతుగా మద్దతు తెలిపిందని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా, నోట్ల రద్దు సమయంలో కేసీఆర్ అసెంబ్లీని ప్రత్యేకంగా ఏర్పాటు
చేసి మరీ ప్రధాని మోదీని అభినందించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మోదీ ప్రేమలో అమరత్వం పొందుతానని గతంలో కేసీఆర్ చెప్పలేదా అని ఆయన ఎద్దేవా చేశారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లుగా వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం బయటపడదని అనుకుంటున్నారని, కానీ బీఆర్ఎస్ , బీజేపీ మధ్య పక్కాగా 'క్విడ్ ప్రో కో' ఒప్పందం నడుస్తోందని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అత్యంత ఖరీదైన ఫార్ములా-ఈ కారు రేస్ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఈడీ వద్ద ఉన్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేసినా కేంద్రం ఉదాసీనంగా వ్యవహరించడం వెనుక ఉన్న మర్మమేమిటని అడిగారు. బీఆర్ఎస్ నాయకులను కాపాడేందుకే బీజేపీ ఈ కేసులను అటకెక్కించిందని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన ప్రభుత్వం పోరాటం కొనసాగిస్తుందని, కేంద్రం నుంచి రావాల్సిన ప్రతి పైసాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తును ఆలోచించుకొని ఓటు వేయాలని ప్రజలను కోరారు. 12 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న భాజపా.. తెలంగాణకు ఏమైనా ప్రాజెక్టులు మంజూరు చేసిందా? అని ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డిని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటిస్తామని ప్రధాని మోదీనే స్వయంగా హామీ ఇచ్చారు. వాటి గురించి చెప్పట్లేదు.. కానీ, మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. వరదల్లో నీటమునిగిన వస్తువులన్నీ కేంద్రం నుంచి నిధులు తెచ్చి తిరిగిస్తామని గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆ హామీని నమ్మి ఆ పార్టీకి చెందిన 50 మందిని కార్పొరేటర్లుగా గెలిపించారు. ఎన్నికలయ్యాక అడిగితే.. వస్తువులకు బీమా ఉంటుందని బండి సంజయ్ మాటమార్చారు. తెలంగాణకు రూ.లక్షల కోట్లు ఇచ్చామని భాజపా నేతలు చెబుతున్నారు. దీనిపై సీఎస్‌ను వివరణ అడిగితే.. మనం రూపాయి చెల్లిస్తే.. కేంద్రం 42 పైసలు ఇస్తోందని చెప్పారు. కేంద్రానికి వచ్చే పన్నుల్లో దక్షిణాది రాష్ట్రాలే 40 శాతానికి పైగా చెల్లిస్తున్నాయి. తెలంగాణకు వచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును రద్దు చేశారు. హైదరాబాద్‌కు వచ్చిన సెమీకండక్టర్ ప్రాజెక్టును మోదీ ఒత్తిడి చేసి.. ఏపీకి తరలించారు. ఇప్పుడు మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. అసలు మున్సిపల్ ఎన్నికలకు మోదీకి ఏం సంబంధం? భాజపా నేతలకు దేవుడు అసదుద్దీన్ ఒవైసీ. ఆయన పేరు లేకుండా ఆ నేతల ప్రచారం ఉండదు. మత రాజకీయాల ద్వారా భాజపా రాజకీయ మనుగడ సాగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇకపోతే తెలంగాణ కోరిన మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ వంటి పథకాలపై ఎలాంటి కదలిక లేదన్నారు. అయితే తెలంగాణ అభివృద్ధికి తాము రెండేళ్లలో అనేక పనులు చేపట్టామని అన్నారు.

## మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!

మొదటిపేజీ తరువాయి
**విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు మోదీ బదులిచ్చారిలా..**

**క్రమశిక్షణ, ప్రేరణ ఏది ముఖ్యం?**
మోదీ: ఆ రెండింటినీ పోల్చకూడదు. ఎంత స్ఫూర్తి పొందినా ఆచరణలో క్రమశిక్షణ లేకపోతే సత్ఫలితాలు పొందలేరు. సమయపాలన, స్థిరత్వం, స్వీయ క్రమశిక్షణే మన ప్రేరణను అర్థవంతమైన ఫలితాలుగా మారుస్తాయి.

**ఏఐతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు నిజమేనా?**
ప్రధాని: సాంకేతికత మన పనితీరును మెరుగుపరుస్తుంది. దాన్ని సరిగ్గా వినియోగించుకుంటే ఏఐకి విద్యార్థులు భయపడాల్సిన పనిలేదు. టెక్నాలజీతో ఎలా పనిచేయాలన్నది నేర్చుకోవడం చాలా ముఖ్యం.

**విద్యార్థులకు ఐదు ట్రావెల్ డెస్టినేషన్స్ చెప్పండి?**
మోదీ: ముందు మన సొంత ప్రాంతాలపై దృష్టిపెట్టాలి. మీ జిల్లా, నగరం, రాష్ట్రంలో ఉన్న ముఖ్యమైన ప్రాంతాల జాబితాను రాసుకోండి. ఆ తర్వాత ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోండి. మన సమీపంలో ఉన్న ప్రాంతాల విశిష్టతను తెలుసుకుంటే.. అది భవిష్యత్తులో ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**మంచి నాయకుడిగా ఎలా మారాలి?**
ప్రధాని: మన విధివిధానాలకు ఎన్నటికీ భయపడకూడదు. విధేయత, నిబద్ధతతో పనిచేయాలి. నిలకడగా సరైన పని చేయడమే నిజమైన నాయకత్వం. లీడర్‌షిప్‌నకు ముఖ్యమైన లక్షణం ఏంటంటే.. మీ ఆలోచనలను కనీసం 10 మందికైనా స్పష్టంగా తెలియజేయగలగడం.
మెదడు ఆరోగ్యంగా పనిచేయాలంటే కంటినిండా నిద్రపోవాలని ప్రధాని సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు జీవితాన్ని కూడా ఆస్వాదించాలని పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసంగా ఉండటం చాలా ముఖ్యమని, అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమని తెలిపారు.

## స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానం..?

మొదటిపేజీ తరువాయి
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదంతో ఉభయ సభల కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోంది. సభలో తమను మాట్లాడనివ్వడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చేందుకు విపక్షాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం వెల్లడించింది. అవిశ్వాస తీర్మానం తెచ్చేందుకు ఇప్పటికే విపక్షాలు నోటీసులిచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై స్పందించేందుకు కాంగ్రెస్ నిరాకరించింది. తమ చర్య కోసం వేచిచూడాలని పేర్కొంది. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ప్రసంగించేందుకు విపక్ష నేత రాహుల్ గాంధీని స్పీకర్ అనుమతించలేదని ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణ. ఇక, కాంగ్రెస్ ఎంపీలు, మహిళా నేతలను కించపరిచేలా మాట్లాడిన భాజపా ఎంపీ నిషికాంత్ దూబేపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అందుకే ఈ అవిశ్వాస తీర్మానం తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.
మంచి నాయకుడిగా ఎలా మారాలి? మోదీ సమాధానమిదే..!
ఈ తీర్మానం తీసుకురావాలంటే కనీసం 100 మంది ఎంపీల సంతకాలు అవసరం. ప్రస్తుతం విపక్షాలు ఆ సంతకాల సేకరణలో ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో అవిశ్వాస తీర్మానంపై నిర్ణయం తీసుకున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో టీఎంసీ, డీఎంకే, వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీలు పాల్గొన్నట్లు తెలిపాయి.
మరోవైపు, పార్లమెంట్‌లో సోమవారం కూడా సభా కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. విపక్షాల నిరసనలతో లోక్‌సభ పలుమార్లు వాయిదా పడింది. అటు రాజ్యసభలో ఖర్గే ప్రసంగానికి అనుమతి లభించకపోవడంతో విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి.

## రూ.54వేల కోట్లు కొల్లగొట్టారు.. ఇది భారీ దోపిడీ: డిజిటల్ మోసాలపై సుప్రీం

మొదటిపేజీ తరువాయి
దేశంలో డిజిటల్ అరెస్టు మోసాలు పెద్ద ముప్పుగా మారాయి. ఈ సమస్యపై సోమవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో సైబర్ నేరగాళ్లు రూ.54వేల కోట్లు కొల్లగొట్టారని, ఇది భారీ దోపిడీ అంటూ ఆందోళన వ్యక్తంచేసింది. దోచుకున్న సొమ్ము చిన్నరాష్ట్రాల బడ్జెట్ కంటే ఎక్కువగా ఉందని పేర్కొంది. ఈ మోసాల పై అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా విచారణ జరిగింది. వాటికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ, బ్యాంకులు, టెలికమ్యూనికేషన్ విభాగం సంప్రదింపులతో నిర్ణీత ప్రమాణాల కార్యాచరణ ను రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అందుకు నాలుగువారాల గడువు ఇచ్చింది. ఈ నేరాలకు కొందరు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం, కుట్ర కూడా కారణం కావొచ్చని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఆర్‌బీఐ, బ్యాంకుల నుంచి సకాలంలో చర్యలు ఉండాలని ఆదేశించింది.
డిజిటల్ అరెస్టు కేసుల్లో పరిహారం విషయమై ఆర్‌బీఐ, టెలికమ్యూనికేషన్ విభాగం, ఇతర విభాగాలు సంయుక్తంగా సమావేశంకావాలని సూచించింది. తదుపరి విచారణను నాలుగువారాలకు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ)ఉపశమనాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందివ్వనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. అయితే ఆ లావాదేవీలు దురుద్దేశంతో కూడుకున్నవి కాకుండా ఉండాలన్నారు.

## క్షేత్రస్థాయిలో ఉదాసీనత పనికిరాదు

మొదటిపేజీ తరువాయి



తాము నాలుగు గోడల మధ్య కూర్చునే వ్యక్తులం కాదని పవన్ అన్నారు. అంతా అద్భుతంగా ఉందని చెబుతున్నా.. కొన్నిచోట్ల గ్యాప్స్ ఉన్నాయని వ్యాఖ్యానించారు. అనుకున్న లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచేయాలని తేల్చిచెప్పారు. పాలసీలను అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నా మన్నారు. పల్లెపండుగకు రూ.2,500 కోట్లు, అడవితల్లి బాటకు రూ.1,005 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. వివిధ పథకాలకు రూ.11,328 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. జల్‌జీవన్ మిషన్‌కు రూ.25వేల కోట్ల మొబిలైజేషన్ చేశామన్నారు. ఇప్పటికే దాదాపు రూ.10వేల కోట్ల పనులు ప్రారంభ మయ్యాయని పవన్ తెలిపారు. ఉన్న తక్కువ వనరులను ఉపయోగించుకొని ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాని సహాయ సహకారాలు, ముఖ్యమంత్రి అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని వెల్లడించారు. ప్రతి రూపాయి క్షేత్రస్థాయిలో కనిపించాలని... ప్రాజెక్టులు పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఉదాసీనత ఉంటుందన్నారు డిప్యూటీ సీఎం. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్‌లు రీచ్ కావలంటే చాలా వరకూ ఎక్స్యూజెస్ కనిపిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి, తాను అకౌంటబిలిటీ ఫిక్స్ చేసుకుంటున్నామని.. అందుకే క్షేత్ర స్థాయిలో ఫలితాలు రావాలని కోరుతున్నామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు, ఆదాయార్జన శాఖల పురోగతిపై సమీక్షించారు. 2026-27లో కేంద్ర ప్రాయోజిత పథకాల కార్యాచరణపై దిశానిర్దేశర చేసారు.

# తీర్థయాత్రికుల కొరకు ప్రత్యేక రైళ్ళు,

**●ఐ.ఆర్.సి.టి.సి.- టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 9, 2026:

తీర్థ యాత్రలకు వెళ్ళే వారి కోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఐ.ఆర్.సి.టి.సి.- టూరిజం సికింద్రాబాద్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి, రైల్వే శాఖ అధికారులతో కలిసి రైల్ టూర్ ప్యాకేజెస్ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ పి.వి . వెంకటేష్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం మార్చి 21, ఏప్రల్ 14 తేదీ లలో 2 ప్రత్యేక ప్యాకేజీలను "భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్యాకేజీలో మార్చి 21వ తేదీన ప్రారంభమై 28వ తేదీ వరకు దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో



(రాజ్గదీ+53)(తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఉంటుందని. ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14 వేల 700 రూపాయలు, 3 ఎ.సి. ధర 22 వేల 300 రూపాయలు, 2 ఎ.సి. ధర 28 వేల 700 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా కొనసాగుతుందని తెలిపారు. 2వ ప్యాకేజీలో ఏప్రల్ 14వ తేదీన ప్రారంభమై 24 వ తేదీ వరకు సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర (రాజ్గదీ+55): ఉజ్జయిని (మహాకాళేశ్వర్ ఒ ఓంకారేశ్వర్) ద్వారక (నాగేశ్వర్), సోమనాథ్ (సోమ్నాథ్), పూణే (భీమశంకర్), నాసిక్ (త్రయంబకేశ్వర్), ఔరంగాబాద్ (గ్రీష్ణేశ్వర్) ఉంటుందని, ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 17 వేల 600 రూపాయలు, 3 ఎ.సి. ధర 26 వేల 700 రూపాయలు, 2 ఎ.సి. ధర 34 వేల 600 రూపాయలుగా ఉంటుందని తెలిపారు. ఈ యాత్ర సికింద్రాబాద్, కామారెడ్డి ;నిజామాబాద్ ధర్మాబాద్; ముద్ఖేడ్ హజూర్ సాహిబ్ నాందేడ్; పూర్ణ మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్, టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ భీమా, రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రతి రైలులో 639 మంది ప్రయాణికులు ఉంటారని, ప్రతి 70 మందికి ఇద్దరు సమన్వయకర్తలు అందుబాటులో ఉండి అన్ని సౌకర్యాలు సమకురుస్తారని, కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్, రైలులో సి.సి. కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలిపారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030727, 9281030759 లకు సంప్రదించాలని, మరిన్ని వివరాలకు www.irctctourism.com వెబ్ సైట్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జెఎసి అత్యవసర సమావేశం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్"

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి

ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జెఎసి అత్యవసర సమావేశం నిర్వహించటం జరిగిందిలి ఈ సమావేశానికి జెఎసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి.యాదగిరి హాజరై ప్రసంగిస్తూ ఆర్టీసి కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సుమారు రెండున్నర సంవత్సరాల నుండి జెఎసి ఆధ్వర్యంలో పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి, యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ హామీల అమలుకు నోచుకోలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ప్రధానంగా ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లపై



ఆంక్షలను ఎత్తివేస్తామని, 2021 వేతన సవరణ అమలు చేస్తామని, ఆర్టీసిని విస్తరిస్తామని, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి ఏ ఒక్కటీ అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారులిఆర్టీసి కార్మికులపై ఈ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి విపరీతమైన పనిభారాలు మోపిందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేయిస్తూ కార్మికుల నడ్డి విరుస్తున్నారని, ఇంకా ఎంతకాలం ఈ బాధలు, కష్టాలు కార్మికులుఅనుభవించాలని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులలో రోజు రోజుకూ అసంతృప్తి, వ్యతిరేకత తీవ్రరూపం దాలుస్తున్నాయని, అందులో భాగంగా ఈరోజు జెఎసి నాయకత్వం ఫిబ్రవరి 24న "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని తెలిపారులికావున కార్మికవర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్దయెత్తున తరలివచ్చి "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారులి. సమావేశంలో సి.ఎన్.కృష్ణ-ఎన్.ఎం.యు, జె.రాఘవులు-ఈయు, ఎన్.బాల్ రెడ్డి-ఈయు, ఎన్.బుద్ధ విశాల్-బికెయు,ఎం.ఎ.మజీద్--ఈయు, డి.రాంచందర్-బిడబ్ల్యుయు, పాపయ్యగౌడ్, ము త్యాలు, రమేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వారసుల మధ్య తగాదా మధ్యవర్తిత్వమే వారధిగా పరిష్కారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

మహబూబాబాద్ జిల్లా లో రెండు కుటుంబాల మధ్య తలెత్తిన ఆస్తి వివాదం మధ్యవర్తిత్వం ద్వారా మహబూబాబాద్ మీడియేషన్ సెంటర్లో పరిష్కారమైంది.మహబూబాబాద్ జిల్లాకు చెందిన దాచేపల్లి కుటుంబానికి మరియు అత్తలూరి కుటుంబానికి మధ్య ఆస్తి వివాదం తలెతింది. దీంతో అత్తలూరి కుటుంబం, దాచేపల్లి కుటుంబం పై మహబూబాబాద్ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు సీనియర్ సివిల్ జడ్జ కోర్టులలో వేరు వేరుగా రెండు సివిల్ కేసులు 2017 లో దాఖలు చేశారు. ఈ రెండు కేసులు పెండింగ్లో ఉండగానే 2018లో



దాచేపల్లి కుటుంబం మరొక సివిల్ కేసు మహబూబాబాద్ జిల్లా కోర్టులో దాఖలు చేశారు. అప్పటినుండి ఈ మూడు సివిల్ కేసులు కోర్టులో పెండింగ్లో ఉన్నాయి. గత జనవరి 9వ తారీఖున కోర్టు వాయిదా సందర్భంగా ఇరుపక్షాలతో మాట్లాడిన జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వ కేంద్రానికి పంపించారు. మూడు సివిల్ వివాదాలతో ముడిబడి ఉన్న ఈ కేసులో మధ్యవర్తిగా న్యాయవాది వి హరికృష్ణని మీడియేషన్ సెంటర్ కోఆర్డినేటర్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని షాకెల్లి నియమించారు.అప్పటినుండి శిక్షణ పొందిన మధ్యవర్తి హరికృష్ణ పలు దఫాలుగా ఇరుపక్షాలతో మధ్యవర్తిత్వం నిర్వహించటంతో వివాదం రాజీమార్గంలో పరిష్కారం అయింది. ఇరుపక్షాల న్యాయవాదులు కే. విజయభాస్కరరావు, పి. కృష్ణయ్య సమక్షంలో ఇరువర్గాల వారు మధ్యవర్తిత్వ ఒప్పంద పత్రంలో సంతకాలు చేసి వివాదాన్ని శాశ్వతంగా పరిష్కరించుకున్నారు.

## ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో మొబైల్ కోర్టు సివిల్ కేసుల విచారణ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ చర్యలు తీసుకోవాలి.

జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

గౌరవ హైకోర్టు ఆదేశాలు మేరకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం మొబైల్ కోర్టు లును తొలగించి రెవెన్యూ డివిజన్ అధికారుల కు ట్రైబల్ ఏజెన్సీ ఏరియా ఐదవ షెడ్యూల్ ఏరియా లోని మొబైల్ కోర్టు విధులు అప్పగించడం జరిగింది.గౌరవ సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయ మూర్తి సూర్య కాంత్ గారు, గౌరవ ప్రధాన న్యాయ మూర్తి హైకోర్టు తెలంగాణ ఎ.కె. సింగ్ గారు, గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, గౌరవ సెంట్రల్ ట్రైబల్ మినిస్టర్ జువాల్ ఓ ర శీ గారికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొబైల్ కోర్టు లు విధులు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ చర్యలు తీసుకోవాలని గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు కి,సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పి ట్టా. శ్రీనివాస్ రెడ్డివిజ్ఞప్తి చేశారు.హైకోర్టు తీర్పు ప్రకారం రద్దు కావడం వలన మొబైల్ కోర్టు విధులు రెవెన్యూ డివిజన్ అధికారులు కు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగం 5 వ షెడ్యూల్ లో సివిల్ కోర్టు కేసుల విచారణ బాధ్యతలు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు లకు అప్ప గిస్తూ ప్రజా ప్రయోజనాలు వ్యాజ్యం కింద విచారణ జరిపి గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి సుప్రీం కోర్టు న్యాయ వాది బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు విజ్ఞప్తి చేశారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ట్రైబల్ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సివిల్ కోర్టు కేసుల విచారణ బాధ్యతలు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టుకు అప్పగిస్తూ పార్లిమెంట్ లో బిల్లు ప్రవేశ పెట్టి ఉభయ సభల్లో సంబంధించిన చర్చ జరిపి ఆమోదం తెలిపి సివిల్ కోర్టు కేసుల విచారణ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిపి ప్రజలకు అండగా నిలబడి తోడుగా నీడగా సేవ చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి కి వినతి పత్రం లో విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో రాజ్యాంగం లో మార్పులు చేపట్టి ప్రజలకు గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలు కు క్లయింట్ లు కు న్యాయం చేయాలని పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## యోగ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన జమ్మికుంట విద్యార్థిని

**●యోగా రాణి జశ్వానిక కు పాఠశాల బృందం అభినందనల వెల్లువ**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 09 ఫిబ్రవరి

హుజురాబాద్ నియోజకవర్గం స్థాయిలో నిర్వహించిన యోగాసన క్రీడలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి జశ్వానిక ప్రథమ స్థానంలో గెలుపొందింది. సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్న తరుణంలో విద్యార్థిని వినూత్న యోగాసనాలతో పలువురుని అబ్బుర పరిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం



సురేష్ బాబు మాట్లాడుతూ యోగాసనాలతో ఆయుష్షు ప్రమాణం పెంచుకోవచ్చని తెలిపారు. మానసిక ఉల్లాసాన్ని తగ్గించేందుకు, ఏకాగ్రతను



పెంపొందించేందుకు యోగాసనాలు ఎంతో ఉపకరిస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరియు ఫిజికల్ డైరెక్టర్ (పిడి) మాంకాళ ప్రేమలత ప్రోద్భలంతో విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షించదగిన విషయం. సాహసం తో కూడినయోగాసనాలతో రాణిస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం గమనార్హం. తదనంతరంఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది అభినందించారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం





జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖకు సంబందించిన అర్జీలు (06) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల స్తాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య సుధావాహిని సంస్థ ఆధ్వర్యంలో పద్య లీల గానహేల కార్యక్రమం.

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 9:

మంచిర్యాల జిల్లా సీఎంఆర్ కాంప్లెక్స్ సుచిత్ర ఇన్ సెల్లార్ లో ఆదివారం "సంగీత సాహిత్య సుధా వాహిని సంస్థ" ఆధ్వర్యంలో"పద్య లీల గానహేల" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాగ్గేయకారులు పొనకంటి దక్షిణామూర్తి గారిచే విలక్షణ సాంప్రదాయ లలిత, జానపద,సినీ,గేయ, శాస్త్రీయ, పద్య రాగావధాన కార్యక్రమము నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సాహిత్య,కళా పిపాసకులు, కవులు, కళాకారులు




సాహితీ, కళాపోషకులు, అభిమానులు హితులు, సన్నిహితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దుర్గం రాజేశం గౌడ్ ప్రచార కార్యదర్శి నోముల చంద్రశేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 20వ తేదీలోగా రైతులు పత్తి విక్రయించాలి,

**●మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 9, 2026: మంచిర్యాల

జిల్లాలోని రైతులు ఈ నెల 20వ తేదీలోగా తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించాలని, మంచిర్యాల జిల్లా మార్కెటింగ్ అధికారి మొహ్మద్ షాహబుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025- 26 పత్తి సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రైతులు తమ సమీపంలోని సి. సి. ఐ .కొనుగోలు కేంద్రాలలో ఈ నెల 20వ తేదీ లోపు విక్రయించాలని తెలిపారు. ఈ మేరకు ముందస్తు సమాచారం అందించడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గమనించి తమ వద్ద ఉన్న పత్తిని విక్రయించి లబ్ధి పొందాలని తెలిపారు.

## చొప్పదండి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా





చొప్పదండి(జనసముద్రం న్యూస్):

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి మున్సిపల్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి చొప్పదండి మున్సిపల్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. చొప్పదండి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి, కుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ గా తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గుమ్లాపూర్ లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధికి కావలసిన పనుల వివరాల జాబితాను ముఖ్యమంత్రికి అందజేశానని, చొప్పదండిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 11వ తేదీన జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 16 వార్డులో కారు జోరు కొనసాగుతుంది

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి గుగులోత్ గంగ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు తనను గెలిపిస్తే 16వ వార్డులోని ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, సైడ్



కాలువలు, భగీరథ వాటర్ పైప్‌లైన్లు, డోర్ నెంబర్ల మంజూరు వంటి అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు 16వ వార్డులోని ఓటర్లను అడిగితే కారు గుర్తుకే ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, పెద్దలు, ఓటర్లు గుగులోత్ గంగను ఆశీర్వదిస్తూ, మీరు గెలిచి మున్సిపాలిటీలో 16వ వార్డు కౌన్సిలర్గా ప్రమాణ స్వీకారం చేస్తారని ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో అనీష్ పాషా, సలాం పాషా, కాడబోయిన వెంకన్న, పెద్ద బోయిన కృష్ణ, అచ్చమ్మ, చారి తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ 3వ వార్డు ఇంటింటి ప్రచారంలో ప్రజల మనసులో ఉన్న కొండా రజితదే గెలుపు

**●కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 09(జనసముద్రం)

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా రజితకు మద్దతుగా ఎల్కతుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడవాడ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కొండా రజితను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, మూడవ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పూర్తి సహకారంతో వార్డుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు



కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గత తొమ్మిదేళ్లుగా హుస్నాబాద్ పట్టణం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్య పనుల్లో గణనీయమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్న వీరమల్లు రంజిత్ రెడ్డి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాల మాఫీ వంటి పథకాలు మహిళల ఆర్థిక బలోపేతానికి దోహద పడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కొండా రజిత గెలిస్తే మూడవ వార్డులో రహదారుల అభివృద్ధి, శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుధ్య మెరుగుదలతో పాటు మహిళలు, యువతకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, ముప్పు శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్రికా ప్రకటన అమెరికాతో కుదుర్చుకున్న తాత్కాలిక వాణిజ్య ఒప్పందము ముసాయిదా ఫార్మర్ వర్క్ ఆర్ఎస్ఎస్ బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన లొంగుబాటు

**●బిల్లా కంటి సూర్యం**

**●సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో అమెరికాతో భారత్ వ్యవసాయ ఉత్పత్తులపై చేసుకున్న ఒప్పందాలకు వ్యతిరేకంగా నేడు బయ్యారం మెయిన్ రోడ్డు పై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం ఈ కార్యక్రమం ఉద్దేశించి కామ్రేడ్ బిల్లాకంటి సూర్యం మాట్లాడుతూ ఫిబ్రవరి 26, 2026న వైట్ హౌస్ భారత అమెరికా సంయుక్త ప్రక్కనను విడుదల చేస్తూ ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందం ముసాయిదా కుదిరిందని ప్రకటించింది మన భారత ప్రధాని



నరేంద్ర మోడీ ఈ ఒప్పందాన్ని స్వాగతించాలని అయితే ఈ ముసాయిదా భారత పరిశ్రమలు వ్యవసాయం మరియు పాల రంగాలను అస్తవ్యస్తం చేస్తుంది అన్నారు వాస్తవానికి భారత ఆర్థిక వ్యవస్థకే అత్యంత ప్రమాదకరమైన సంకేతాలను ఇస్తుందని ఇది అమెరికా కార్పొరేట్ శక్తుల ముందు ఆర్ఎస్ఎస్ బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం లొంగిపోయిందని స్పష్టం చేస్తుంది భారత ప్రజలకు చేసిన ఈ ద్రోహం నుండి దృష్టి మరచడానికి ప్రభుత్వ అనుకూల మీడియా అమెరికా చేసిన విడుదల చేసిన మ్యాపులో పిఓకే మరియు ఆక్సై చిండ్లను భారతదేశంలో ప్రజల చూడడానికి హైలెట్ చేస్తుంది డోనాల్డ్ ట్రంప్ ప్రదర్శించే ఇలాంటి చర్యలకు పెద్దగా ప్రాముఖ్యత నేనెప్పటికీ ఈ ఒప్పందం దేశ ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి ఈ లొంగుబాటు ఆశ్చర్యకరమేమి కాదు ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థను శీలిస్తున్న వృద్ధి పెరుగుతున్న అప్పులు మరియు తగ్గుతున్న ఉపాధి వంటి గడ్డ పరిస్థితిలో ఉందని వెల్లడించింది పదకొండేలా పాలనలో అసంఘటిత కార్మిక రంగం వ్యవసాయ రంగాన్ని ఈ ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిం

## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**●ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**●మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ**

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి: 09 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు



సహకరించాలని కోరారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000/- ల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని 2,70,000/- రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని, 110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు. 33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా, 45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు ఓటర్లను ప్రలోభ్ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు


## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ మహబూబాబాద్ నందు షీ టీం అవగాహన సదస్సు

**●మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధి.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ షీ టీం ఎస్ఐ సునంద గారు షీ టీం సభ్యులతో కలిసి తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, ఏ హెచ్ టి యు సైబర్ క్రైమ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, స్ట్రీట్ హరాస్మెంట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ :- షీ టీం సేవలు వాటి ఉద్దేశాన్ని వివరిస్తూ ఎప్పుడూ అందుబాటులో ఉండే డయల్ 112 శీతీ 100 లేదా మహబూబాబాద్ షీ టీం నెంబర్ 8712656935 నంబర్లను ప్రతి ఒక్కరు



గుర్తుంచుకోవాలని సూచించారు.

సోషల్ మీడియాలో( ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్) గుర్తుతెలియని వ్యక్తులతో స్నేహం చేయడం, వ్యక్తిగత వివరాలు, ఫోటోలు పంచుకోవడం వంటి వాటితో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆన్లైన్ వేధింపులు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

టీ- సేఫ్ యాప్ ; విద్యార్థులు మహిళల భద్రత కోసం టీ సెఫ్ యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో దాన్ని ఉపయోగించే విధానం, మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి గురించి భరోసా సెంటర్ సేవలు, లైంగిక వేధింపులు, పోకసో యాక్ట్ గురించి, మానవ అక్రమ రవాణా గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎండి. రహీం హుస్సేన్ సార్ మరియు అధ్యాపక సిబ్బంది విద్యార్థులు,

షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ మరియు సిబ్బంది అరుణ, పార్వతి, రమేష్, భరోసా సిబ్బంది జ్యోత్స్న ,రేణుక,

ఏ హెచ్ టి యు ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

---

**హుజూర్నగర్ 26వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న శ్రీమతి బెల్లంకొండ లలితా శ్రీనివాస్ గారిని**

**అఖండ మెజార్టీతో హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించగలరని ప్రార్థన**

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్

హుజూర్నగర్ కోదాడ రోడ్డు టీచర్స్ కాలనీలో 26వ వార్డు ఓటర్ మహాశయులకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించి ఈ సందర్భంగా వార్డులోని ఇంద్ర మహిళను దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో ఇల్లు మంజూరు చేయుటకు కృషి చేస్తానని తెలియజేసినారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీమతి బెల్లంకొండ లలిత శ్రీనివాస్ అఖండ మెజార్టీతో గెలిపించి హస్తం గుర్తుపై ఓటు వేయగలరు మా ప్రార్థన



## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో అధికారులను



ఎల్కతుర్తి, ఫిబ్రవరి 09(జనసముద్రం)

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నాయకత్వంలో హనుమకొండ జిల్లాలో కీలక అధికారులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రవి, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్‌లను కలిసి శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రజలకు సంబంధించిన పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, వాటిపై వినతి పత్రాలను సమర్పించారు. ప్రధానంగా సమాచార హక్కు చట్టం అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందడంలో జరుగుతున్న జాప్యాలు, ప్రజలకు అవసరమైన పారదర్శకత పెంపు,



అలాగే ఆసుపత్రులు, రెవెన్యూ శాఖలతో సంబంధం ఉన్న సమస్యలను వివరించారు. ఈ విషయాలపై స్పందించిన అధికారులు సమస్యలను సవివరంగా విని, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు, హనుమకొండ, వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయండి:





**●మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి.**

**●మహబూబాబాద్ పురవిధుల్లో టౌన్ డీఎస్పీ నంబూరు తిరుపతిరావు ఆధ్వర్యంలో పోలీసుల కవాతు (ఫ్లాగ్ మార్చ్)**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని ఎవరికీ భయపడాల్సిన పరిస్థితి లేదని ప్రజలకు పోలీస్ శాఖ అండగా నిలబడుతుందని మహబూబాబాద్ టౌన్ డీఎస్పీ నంబూరు తిరుపతిరావు అన్నారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి ఐపిఎస్ ఆదేశాల ప్రకారం ఈ రోజు ఉదయం మహబూబాబాద్ పట్టణంలోని శ్రీనివాస సెంటర్, నెహ్రూ సెంటర్, సాయిబాబా టెంపుల్ రోడ్, పత్తిపాక మరియు బాబునాయక్ తండా ప్రాంతాలలో సుమారు వంద మంది పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజల్లో నమ్మకాన్ని కలిగించేందుకు పట్టణంలోని పలు వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వదిలి పెట్టమని, ప్రతి ఒక్కరు మున్సిపల్ ఎన్నికలలో నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్, రూరల్ సర్కిల్ అధికారులు మరియు సిబ్బంది, పోలీస్ హెడ్ క్వార్టర్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగకు హాజరైన.





**ప్రకృతి ప్రేమికుడు. హరిత మిత్ర అవార్డు గ్రహీత.దైద వెంకన్న........**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9

హైదారాబాద్ రంగారెడ్డి జిల్లా కడ్తల మండలం. అన్మాస్ పల్లి గ్రామంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవెల్యేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నిర్వహించిన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రోపెసర్ కోదండ రామ్ హాజరయ్యారు. ఈ విత్తనాల అండుగ లో అర్గానిక్స్ వ్యవసాయం చేసిన రైతులు పండించిన పంటల స్టాల్స్ మరియు ఆర్టి కల్చర్ వారు నిర్వహించిన స్టాల్ వీరితో పాటు దైద వెంకన్న పాడిన పాట... అన్న దాత రైతు బాధ చూడమ్మో... బ్రతు చూడమ్మా ...బ్రతుక లేక రైతు బ్రతుకుతున్నాడే చితికి పొయ్యాడే. "అన్న దాత రైతు"కూడా అందరిని ఎంతగానో ఆకట్టుకుంది.

**వెంకన్న మాట్లాడుతూ.....**

ఈ దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే మళ్ళీ ప్రకృతి వ్యవసాయం చెయ్యవలసిన అవసరం ఉందని అన్నారు. రసాయన ఎరువుల వాడకంతో పండించిన పంటలు తినడం వాళ్ళ మానవులు అనారోగ్య పాలవుతున్నారని ఇదే కొనసాగితే భూమాత కూడ పూర్తిస్థాయిలో భూమి సారవంతం కొల్పోతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు ఒక ప్రణాళికతో ఒక కమిటీ వేసి ప్రకృతి వ్యవసాయాన్ని చేసే విదంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ యట్నక్క కార్యక్రమానికి ప్రకృతి రైతులు. మహిళలు. విద్యార్దులు. స్వచ్ఛంద సంస్థలు. శాస్త్ర వేత్తలు. నిపుణులు మహిపాల్ రెడ్డి. రిటైర్ ఆఫీసర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## .తాత్కాలిక మరుగుదొడ్లు,చలువ పందిర్ల పనులు

జనసముద్రం న్యూస్, పోలవరం నియోజకవర్గం, ఫిబ్రవరి 09,

మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పట్టిసీమ ఇచ్చేసే భక్తులకు అవసరమయ్యే తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానాలు చేసిన భక్తులు బట్టలు మార్చుకునేందుకు గదులు, నడిచి వెళ్ళే భక్తులు సేద తీరేందుకు చలువ పందుర్లు పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఉత్సవాలు నాటికి పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని చలువ పందుర్లు కాంట్రాక్టర్లు కాంట్రాక్టర్లు లోవిశెట్టి వీరబాబు, నునకాని ధర్మేంద్ర తెలిపారు..



గోదావరి నదిపై ఏర్పాటుచేసిన పంటెలు మార్గం నుండి ఆలయం వరకు ఇసుక తేనెల్లో రహదారి మార్గంలో భక్తులు సేద తీర్చుకునేందుకు 20 చలువ పందుర్లు, నదిలో స్థానం చేసిన భక్తులు బట్టలు మార్చుకునేందుకు 40 తాత్కాలిక గదులు, 40 మరుగుదొడ్లు పనులు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు.



# భాగవత రసం శ్రీకృష్ణ జననం

**-ఘనంగా కృష్ణ జన్మదిన వేడుకలు**

**-ప్రవచకులు పాలెపు భారత శర్మ**

జన సముద్రం న్యూస్, కోహెడ, ఫిబ్రవరి 9:( కోహెడ ప్రసాదరావు)



భాగవతం యావత్తు శ్రీకృష్ణ జననంతో మరింత రసమయంగా భక్తిమయంగా కొనసాగుతుందని ప్రముఖ పురాణ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలె భారత్ శర్మ అన్నారు.

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శు క్రాతల్ (శుకస్థల్) లో లో జరుగుతున్న భాగవత సప్తాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాల్గవ రోజున భాగవత సప్తాహాన్ని కొనసాగించారు. భాగవతోత్తముల సేవ, సాంగత్యం అపారమైన భక్తితో భగవంతుని చేరి, తద్వారా మోక్షం పొందవచ్చునని భాగవత సప్తహ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలేపు భరత శర్మ అన్నారు. భాగవతంలో ప్రధాన దైవమైన శ్రీకృష్ణుని జననం అత్యద్భుతమైన దని, భక్తులపై అపారమైన కరుణ కృప చూపే శ్రీకృష్ణుని జనన ఘట్టం అత్యద్భుతముగా ఆయన వివరించారు. హైదరాబాదుకు చెందిన ముత్యం ఓం ప్రకాష్ గుప్త పద్మా దంపతులు తమ తల్లి,తండ్రులు కీర్తిశేషులు ముత్యం ప్రేమలాబాయి- నరసింహులు గుప్తా జ్ఞాపకార్థకంగా నిర్వహిస్తున్న భాగవత సప్తాహం నాలుగవ రోజున భక్తిరసంతో పలు భాగవతోత్తమల కథలను ప్రవచకులు ఉదాహరణలతో యుక్తంగా చెప్పారు. బాల్య దశలోనే ప్రహ్లాదుడు భగవంతునిపై దృష్టి సారించి, తండ్రి స్వయంగా అనేక కష్టాలు పెట్టిన అవలీలగా ఛేదించి నరసింహ అవతారం సాక్షత్తారించిన తీరు అద్భుతముగా వర్ణించారు. పలు భాగవతో తమలను అక్కున చేర్చుకున్న తీరువంటి కథలను భక్తి సారముతో ప్రవచకులు పాలేపు భరత శర్మ సోదాహరణముగా వివరించడం భక్తులను తన్మయత్వములో ముంచింది. మంథని పట్టణానికి చెందిన గట్టు గీత ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంతంలోని హైదరాబాద్, వేములవాడ, మంథని, కరీంనగర్, సిద్దిపేట తదితర ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 150 మంది భక్తులు భాగవత సప్తాహములో పాల్గొని తరించారు. ఈ ప్రాంతంలోని అతి ప్రాచీనమైన 5000 సంవత్సరాల క్రితం నాటి వట వృక్షాన్ని దర్శించారు. ఈ చెట్టుకిరిందే శుక మహర్షి పరీక్షిత్ మహారాజుకు భాగవత సప్తాహాన్ని 7 రోజులలో బోధించి మోక్షాన్ని కల్పించాడు అన్నది పురాణ గాథలు. ఈ భాగవత సప్తహాన్ని ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత శర్మ చక్కటి సోదాహరణలతో వివరించి శ్రోతలను ఆకట్టుకున్నారు. నాలుగవ రోజున శ్రీకృష్ణ జనన ఘట్టంతో భక్తుల హృదయాల్లో ఆనందం వెల్లి విరిసింది. శ్రీకృష్ణుడు పుట్టిన బహుళపక్ష అష్టమి తిథి రోజున యాదృచ్ఛికంగా శ్రీకృష్ణ జనన ఘట్టం రావడం వల్ల శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలంకరించిన తొట్టెలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని లాలిపాటలతో భక్తులు తన్మయాన్ని పొందారు. శ్రీకృష్ణుని భజనలు కీర్తనలతో ఈ ప్రాంతం మారుగోగింది.

# మధిరలో కాంగ్రెస్ జోరు.. రోడ్ షోలతో జాతర వాతావరణం

**●డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోడ్ షోలకు వెల్లువెత్తిన జనసమూహం**

జన సముద్రం న్యూస్ మధిర ప్రతినిధి// గద్దల కళ్యాణ్



మధిర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు నిర్వహించిన రోడ్ షోలు మధిర పట్టణాన్ని జనజాతరగా మార్చాయి. ఎటు చూసినా కాంగ్రెస్ జెండాలు, జేజేలు, నినాదాలతో పట్టణమంతా మార్మోగింది.

**- ఆడబిడ్డల హారతులతో అభిమానం**

రోడ్ షోల సందర్భంగా మహిళలు, ఆడబిడ్డలు హారతులు పట్టి డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఆశీర్వాదాలతో, అభిమానం చాటుకుంటూ వారు చూపిన ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి వీధిలో భట్టిపై ప్రజాభిమాన వర్షం కురిసింది.

**- ఆఖరి రోజు నాలుగు వార్డుల్లో రోడ్ షో**

ప్రచారం చివరి రోజు సందర్భంగా 16, 17, 18, 19 వార్డుల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రోడ్ షోలు నిర్వహించారు. కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రోడ్ షోను విజయవంతం చేశారు. జనసంద్రమధ్య భట్టి ముందుకు సాగుతూ ప్రజలకు, అభిమానులకు అభివాదం చేస్తూ స్పందించారు.

**- కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.. అభివృద్ధి ఖాయం**

మధిర మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం.. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అంటూ కార్యకర్తలు, ప్రజలు గట్టిగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నమ్మకంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చినట్లు రోడ్ షో స్పష్టంగా చాటింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందన్న విశ్వాసం కార్యకర్తల్లో వెల్లువెత్తుతోంది.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు.... జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**●మునిసిపల్ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

జనసముద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మునిసిపల్ ఎన్నికలపై సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , సాధారణ ఎన్నికల పరిశీలకులు అమోయ్ కుమార్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఇల్లందు మున్సిపాలిటీ అశ్వరావుపేట మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల పరిశీలకుల సమక్షంలో మూడవ ర్యాండమైజేషన్ పూర్తిచేసి పోలింగ్ బృందాలను ఫైనల్ చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని, అక్కడ పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ కూడా పూర్తయినట్లు, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించామని, కౌంటింగ్ హాల్స్ నందు అవసరమైన ఏర్పాట్లు కల్పించామని కలెక్టర్ తెలిపారు.

100 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతంగా పూర్తి చేసామని, పోలింగ్ ముగిసిన వెంటనే సిబ్బందికి అవసరమైన టిఏ, డిఏ ల చెల్లింపులు జరిపేలా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రతి మున్సిపాలిటీకి ఒక ఇంచార్జి అధికారి ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించా మన్నారు. పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పటిష్టంగా చర్యలు తీసుకున్నామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామస్వామి గుట్ట వద్ద ఉన్న ఇండ్ల ఇందిరమ్మ ఇళ్లను 21వ వార్డు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రజలందరికీ ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో అందజేస్తాను

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 10 సూర్యపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవి కుమార్



ఈరోజు 21 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన్నీరు మల్లికార్జునరావు 21వ వార్డు వాటర్ మహాసేయులుతో మరియు పట్టణ కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి నారు, ఈ సందర్భంగా వార్డులోని ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గౌరవ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి గారి సహకారంతో ఇల్లు మంజూరు చేయుటకు కృషి చేస్తానని తెలియజేసినారు కార్యక్రమంలో నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, ఇడుపుగంటి సుబ్బారావు, ఎరగని నాగన్న గౌడ్, అరుణ్ కుమార్ దేశు ముఖ్,మంజు నాయక్, గూడెపు శ్రీనివాస్, ఆదూరు కిషోర్ రెడ్డి, సక్రు నాయక్,తన్నీరు రాధిక, చావా కిరణ్మయి, గొట్టే వెంకట్రామయ్య వీర్లపాటి భాస్కర్, యర్రంశెట్టి పిచ్చయ్య, యుల్లవుల సైదులు, గొట్టే నాగరాజు యాదవ్, ఎల్లవుల రాము, కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్,జక్కుల కొమరయ్య, చావ సహదేవరావు,పాశం వీరరాజు, ఎండ్.రఫి, నిమ్మనగూటి శివ, షేక్ ఉద్దండు, గుంటి యాదగిరి, బొడ్డు గోవిందరావు,అప్పారావు, ములకలపల్లి రవీందర్, ములకలపల్లి అప్పారావు,బాల బోయిన స్వరూప, చక్రాల నవ్య, యుల్లావుల దుర్గ, కొమ్మగాని వెంకట్రావమ్మ, నాగేష్, పురుషోత్తం రావు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు, మహిళా అభిమానులు పాల్గొని మల్లికార్జున కు మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ.. ప్రతి ఓటర్ ని కలిసి వారి సమస్యలు తీర్చుతామని చెబుతూ చెయ్యి గుర్తుకు ఓటు వేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు

# ఈత కొలనులో పడి పదిహేనేళ్ల బాలుడు మృతి

మొయినాబాద్: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మృగవని రిసార్ట్‌లో విషాదం చోటు చేసుకుంది. అక్కడి స్విమ్మింగ్ పూల్‌లో పడి ఓ బాలుడు (15) మృతి చెందాడు. సోమవారం మృగవనిలో వేడుక జరుగుతుండగా.. బాలుడు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఈత కొలనులో పడిపోయాడు. బంధువులు గమనించి అతడిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడం, మృతదేహాన్ని తీసుకెళ్లడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఎల్లంపేట్ మున్సిపాలిటీలో ఎంపీ ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం.

మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 09



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ ఈటల రాజేందర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మరియు దళిత సామాజిక వర్గాల ప్రతినిధులు, ప్రజలతో మరియు ముఖ్య నాయకులతో, వివిధ సంఘాల నాయకులతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉంది. మన వార్డులు, నగరాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ, అమృత్ పథకాల ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యం" అని పేర్కొన్నారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163(ఓల్డ్ 144) అమలు

**-కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్(జనసముద్రం న్యూస్):



నగరంలో మరియు జిల్లాలోని పలు మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ మరియు మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 163 సెక్షన్ (గతంలో 144 సెక్షన్) విధిస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ ఆలం, ఐపిఎస్. గారు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పైన పేర్కొన్న ప్రాంతాల్లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటంపై నిషేధం విధించడమైనది.

**అమలులో ఉండే ప్రాంతాలు**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజూరాబాద్ మరియు జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి.

నిషేధాజ్ఞల సమయం ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 06:00 గంటల నుండి 12వ తేదీ ఉదయం 06:00 గంటల వరకు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయి.

అనుమతులు తప్పనిసరి

ఏదైనా చట్టబద్ధమైన సమావేశాలు లేదా కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తే, సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# మహా శివరాత్రి మహోత్సవము ఆహ్వానం

**●ధరస్య 'విజయోస్తు ! అధర్మస్య నాశోస్తు !!**

**●ప్రాణీషు సద్భావనాస్తు ! విశ్వస్య కళ్యాణమస్తు !!**

**●వారణాసి పురపతే భజ విశ్వనాథం"**

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 09




నేరెడ్మెట్ మల్కాజిగిరి

ఆలయం నిర్మించి 101 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భముగా శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీవిశ్వనాథ దేవాలయము స్థాపితం : 1925 నేరెడ్మెట్ మెయిన్ రోడ్, మల్కాజిగిరిస్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సర మాఘ బహుళ ద్వాదశి 14-02-2026 నుండి 16-02-2026 వరకుశ్రీ మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించు చున్నామని సమస్త భక్తజనులకు భక్తిపూర్వకంగా విజ్ఞప్తి చేయు చున్నాము. ఆలయంలో జరగనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలన్నింటిలోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అన్నపూర్ణాదేవి, శ్రీ కాశీవిశ్వనాథుల కరుణా, కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

# 16 వార్డులో జనసేన పార్టీ జోరుగా ఇంటింటి ప్రచారం :జనసేన పార్టీ ఇంచార్జ్ కోర్ర చందు నాయక్



జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 9 దేవరకొండ. నల్గొండ జిల్లా

దేవరకొండ పట్టణంలో 16వ వార్డు జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి కోర్ర చందు నాయక్ మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు అనంతరం జనసేన పార్టీ అభ్యర్థి కోర్ర చందు నాయక్ మాట్లాడుతూ. జనసేన పార్టీ ముఖ్య నాయకులతో భారీ ర్యాలీతో ప్రచారానికి శ్రీకారం చుట్టారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీతో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను ప్రత్యేకంగా కలుసుకొని వార్డులో ఉన్న సమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు వార్డులో జనసేన పార్టీ వాల్ పోస్టర్లను జనసేన బరిలో దిగడంతో కొన్ని పార్టీలు జీర్ణించుకోలేక వాల్ పోస్టర్లను చింపేయడం దారుణమని అన్నారు 16 వార్డులో ఉన్న ఓటర్లు అన్ని గమనిస్తూ ఉన్నారు ఓటు తో మీకు బుద్ధి గట్టిగా

## అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

# ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్






నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది. వీసా రిజెక్ట్ కావడంతో అతడు ఎదుర్కొనే నిరాశ, ఫ్రస్టేషన్, ఆ తర్వాత తీసుకునే నిర్ణయాలు కథకు ప్రధానాంశాలుగా ఉంటాయని ట్రైజర్ ద్వారా అర్థమవుతోంది. మధ్య మధ్యలో వచ్చే యాక్షన్ ఎపిసోడ్‌లు, కేజీఎఫ్ స్పూఫ్ సన్నివేశాలు, అమెరికా వెళ్లకపోయినా హీరో ఇచ్చే బిల్డప్ డైలాగులు వినోదాన్ని పంచుతున్నాయి. ప్రత్యేకంగా ట్రైజర్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సూచించే విధంగా చూపించిన సన్నివేశాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అమెరికా వీసా నిబంధనల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న యువత ఆవేదనను ప్రతిబింబించే ప్రయత్నం చేసినట్లు అనిపిస్తోంది. అనే క్యాప్షన్ ద్వారా చిత్ర బృందం కథలో ఉన్న అంతర్గత భావాన్ని స్పష్టంగా చెప్పింది. వేసవి కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సిద్ధమవుతున్నారు. వినోదంతో పాటు సమాజంలోని యువత సమస్యలను టచ్ చేస్తూ తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజయ్ దేవరకొండ పెళ్లిపై దర్శక, నటుడు తరుణ్ భాస్కర్ స్పందించారు. 'త్వరలో విజయ్ వివాహం అని తెలిసింది. మీరు వెళుతున్నారా?' అని అడగ్గా.. 'నాకు ఆహ్వానం అందలేదు. ఒకవేళ ఇన్విటేషన్ వస్తే మీకు వాట్సాప్‌లో ఫార్వాడ్ చేస్తా. కలిసి వెళదాం అని సమాధానమిచ్చారు. తన కొత్త సినిమా 'గాయపడ్డ సింహం' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆయన సందడి చేశారు. ఈ నెల 26న విజయ్- రష్మికల వివాహం చేసుకోబోతున్నా రంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో తరుణ్‌ను ప్రశ్నించారు. విజయ్- తరుణ్ స్నేహితులన్న సంగతి తెలిసిందే. హీరోగా మూడు ప్రాజెక్టులు అంగీకరించా. వాటిలోని 'ఓం శాంతి శాంతి శాంతిః' ఇటీవల విడుదలైంది. రెండో సినిమా గాయపడ్డ సింహం మరో సినిమా రాబోతోంది. దర్శకుడిగా ప్రస్తుతం 'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ తెరకెక్కిస్తున్నా. అక్టోబరు,నవంబరులో విడుదలయ్యే అవకాశాలున్నాయి. ఓటీటీ సంస్థ కోసం ఓ ప్రాజెక్టు చేస్తున్నా. వెంకటేశ్‌తో చేయాలనుకున్న మూవీ స్క్రిప్టు దశలో ఉంది. వేరే కథ ఒకటి రాస్తున్నా' అని తెలిపారు.

# 14న పెద్ది సెకండ్ సింగిల్ విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' పై ప్రేక్షకుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' మ్యూజిక్ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుని ఆడియో ప్లాట్‌ఫామ్స్‌లో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు అందరి దృష్టి సినిమా నుంచి రాబోతున్న సెకండ్ సింగిల్ పై పడింది.ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు మరింత ప్రత్యేక ఆకర్షణగా మారింది. తాజా సమాచారం ప్రకారం, రెండో పాట ఒక పవర్‌ఫుల్ ఇంట్రడక్షన్ సాంగ్ గా ఉండనుందని తెలుస్తోంది. రామ్ చరణ్ పాత్రను గ్రాండ్‌గా ఎలివేట్ చేసే ఈ పాటకు ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అదిరిపోయే స్టెప్పులు డిజైన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సాంగ్‌లో చరణ్ మాస్ ఎనర్జీ, స్టైల్ అభిమానులను అలరిస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా స్వయంగా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఈ పాట గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఈ సాంగ్ ఖచ్చితంగా ఒక బ్లాస్ట్ లా ఉంటుంది' అంటూ అభిమానుల్లో మరింత ఉత్సాహం నింపారు. వాస్తవానికి ఈ పాటను డిసెంబర్ చివర్లో విడుదల చేయాలనుకున్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడింది. ప్రస్తుతం ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. అధికారిక ప్రకటన ఈ వారంలో వెలువడే అవకాశముందని సినీ వర్గాలు సూచిస్తున్నాయి. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోంది. అదేవిధంగా కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంతో కూడిన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం భావోద్వేగాలు, యాక్షన్, సంగీతం మేళవింపుతో ఉండబోతోందని తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30 న ఈ సినిమాను గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ సాంగ్‌తోనే సినిమాపై భారీ హైప్ ఏర్పడగా, రాబోయే సెకండ్ సింగిల్ ఆ అంచనాలను మరింత పెంచేలా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# దురంధర్ విజయంతో రెండో పార్ట్

## మరింత అద్భుతంగా తీరుస్తాం



రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన 'ధురంధర్' సినిమా డిసెంబర్ 5న థియేటర్లలో విడుదలై ఊహించని స్థాయిలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు మొదటి రోజునుంచే మంచి టాక్ వచ్చింది. ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ రికార్డులు బద్దలుగొట్టింది. ఈ సినిమా విజయంపై నిర్మాత జ్యోతి దేశ్‌పాండే తొలిసారి మనసు విప్పి మాట్లాడారు. ఫార్చ్యూన్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతి దేశ్‌పాండే తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇది కేవలం మేకర్స్ గెలుపు కాదని, ప్రేక్షకుల విజయమని స్పష్టం చేశారు. చాలా కాలం తర్వాత ప్రేక్షకుల ఊహాశక్తిని పూర్తిగా ఆకట్టుకున్న సినిమా ఇదేనని గర్వంగా తెలిపారు. ఈ సినిమాను ఒక్కసారి చూసిన ప్రేక్షకులు మళ్లీ మళ్లీ థియేటర్లకు వరుస కట్టారన్నారు. 60 రోజులకు పైగా థియేటర్లలో నిలబడటం అంటే అది సాధారణ విషయం కాదన్నారు. ఈ సినిమాను ఆమె లెజెండరీ మూవీ 'షోలే'తో పోల్చారు. షోలే తర్వాత ఇంత స్థాయిలో ప్రభావం చూపిన సినిమా గుర్తుకు రావడం లేదని తెలిపారు. ఇక 'ధురంధర్ 2' అంశంపై జ్యోతి దేశ్‌పాండే తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సినిమా మార్చి 19న థియేటర్లలోకి రానున్న విషయం తెలిసిందే. మొదటి భాగం హిట్ కాకపోతే రెండో భాగం అల్మారాలోనే ఉండిపోయేదని జ్యోతి దేశ్‌పాండే నిజాయితీగా చెప్పారు. కానీ మొదటి భాగం తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్మకంతోనే రెండో భాగంపై ముందే పని మొదలుపెట్టామని అన్నారు. ప్రేక్షకులు సినిమాను ఇంతగా ఆదరించడంతో తమ ఆనందానికి హద్దులేదని చెప్పారు. 'ధురంధర్ 2' మొదటి వర్షన్ కంటే అద్భుతంగా ఉంటుందని.. ఈసారి ఐదు భాషల్లో విడుదల చేయబోతున్నామని వెల్లడించారు. ధురంధర్ ప్రభావం గురించి మాట్లాడుతూ.. ఒక్క భాషలో వచ్చిన సినిమా ఇంత పెద్ద స్థాయిలో విజయం సాధించడం ఇదే మొదటిసారి అని జ్యోతి చెప్పారు. ఈ సినిమా సౌత్ సినిమాల రికార్డులను బద్దలు గొట్టిందని అన్నారు. హిందీ వెర్షన్‌కే దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన కలెక్షన్లు, ఇతర పెద్ద హిందీ సినిమాల కంటే మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. పాకిస్థాన్‌లోనూ అత్యధికంగా చూసిన సినిమాగా ధురంధర్ నిలిచిందని చెప్పారు.



# మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్దాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్దాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్దాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్దాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్దాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.

# 11న నెట్‌ఫ్లిక్స్‌లో అనగనగా ఒకరాజు




నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు'.. సంక్రాంతి కానుకగా.. జనవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయంతో పాటు కలెక్షన్స్ కూడా సాధించింది. ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మించిన ఈ మూవీలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీ ప్రముఖ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది. ఫిబ్రవరి 11నుండి ఈ సినిమా అందుబాటులోకి రానున్నట్లు నెట్‌ఫ్లిక్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేసింది. 'రాజుగారి పెళ్లంటే ఏడు తరాలు అటు ఇటు గుర్తుండిపోవాలి' అని స్పెషల్ పోస్టర్ షేర్ చేశారు.

# తెలుగు రాకున్నా మేనేజ్ చేస్తున్నా వారిణాసి హీరోయిన్ ప్రియాంక

రాజమౌళి-మహేష్ బాబుల క్రేజీ కాంబోలో వస్తున్న 'వారణాసి' సినిమా ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టిస్తోంది. సుమారు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ అడ్వెంచర్‌లో ప్రియాంక చోప్రా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మహేష్ బాబు 'రుద్ర'గా కనిపిస్తుండగా, విలన్ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. అయితే ఈ మూవీ గురించి ఎలాంటి చిన్న వార్త వచ్చిన కూడా నిమిషంలో వైరల్ అవుతుంది. ఇందులో భాగంగా తాజాగా అంతర్జాతీయ మీడియాతో మాట్లాడిన ప్రియాంక, ఈ సినిమాలో నటించడం తన కెరీర్‌లోనే ఒక విభిన్నమైన అనుభవమని పేర్కొన్నారు. ముఖ్యంగా.. తెలుగు భాష రాకపోవడం తనను ఇబ్బంది పెట్టినప్పటికీ, రాజమౌళి సహకారం తో దాన్ని అధిగమిస్తున్నట్లు తెలిపారు. ప్రియాంక చోప్రా మాట్లాడుతూ.. 'వారణాసి సినిమాలో నటించడం నాకు ఒక పెద్ద ఛాలెంజ్‌గా మారింది. నిజం చెప్పాలి అంటే నాకు తెలుగు అస్సలు రాదు, అర్థం కూడా కాదు. కేవలం డైలాగులను అక్షరాలా గుర్తుపెట్టుకుని పలుకుతున్నాను. సెట్‌లో ఒక్కసారిగా డైలాగ్స్ మారిస్తే నాకు చాలా కష్టమవుతుంది. అలాంటి సమయంలో రాజమౌళి సర్ నాకు అండగా నిలుస్తారు. ప్రతి మాట అర్థం, భావం వివరించి అది ఏ టోన్‌లో చెప్పాలో ఆయన వివరంగా చెబుతారు. కొన్నిసార్లు డైలాగ్ అర్థం చేసుకోవడానికి పది నిమిషాలు సమయం తీసుకుని, నా స్టైల్‌లో చెప్పే ప్రయత్నం చేస్తాను. ఇది నాకు ఒక అదనపు పెర్ఫార్మెన్స్ లేయర్ లాంటిది' అని వివరించారు. తన తోటి నటుడు పృథ్వీరాజ్‌కు కూడా తెలుగు రాదని, కానీ తనకంటే ఆయనే కొంచెం బెటర్ అని ప్రియాంక సరదాగా వ్యాఖ్యానించారు.



## సుమారు 8 లక్షల మోటారు సైకిలు రికవరీ. మాచర్ల పట్టణ సిఐ టి .వెంకటరమణ





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 09**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి సంబంధించిన 01.01.2026 నాడు తన ఇంటి ముందు ఉంచిన తన వాహనం కనిపించకపోవడంతో ఫిర్యాదు ను 06.02.2026 తేదీన ఫిర్యాదు ఇవ్వటం జరిగింది. పల్నాడు జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు గురజాల డి.ఎస్.పి ఆధ్వర్యంలో పట్టణ సీఐ టి .వెంకటరమణ ,ఎస్సై .వెంకటరావు, పి .రమేష్ వేరువేరు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారు. ఫిర్యాది మాచర్ల టౌన్ లోని శ్రీ లక్ష్మమ్మ దాల్ మిల్లు లో డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు. హోండా యునికార్న్ మోటార్ సైకిల్ నెంబర్. ఏపీ 40 డి 9135 దాని విలువ సుమారు 90000 రూపాయలు ఉంటున్నట్లు తెలిపారు. పోలీసు బృందాలు దర్యాప్తు చేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ముద్దాయి ని ది.07.02.2026 రాత్రి 7:00 గంటల ప్రాంతంలో మాచర్ల నుండి గుంటూరు వెళ్లే మెయిన్ రోడ్డు పై నెహ్రూ నగర్ వద్ద అదుపులోకి తీసుకొని ముద్దాయి ని విచారించగా ముద్దాయి నుండి సుమారు 9 ద్విచక్ర వాహనాలను రికవరీ చేసినట్లు తెలిపారు. రికవరీ వివరాలు హోండా యూనికాన్ 2, పల్సర్ ఎన్ ఎస్ 200 నం. 2, యమహా బైక్ ఒకటి , సి బి షైన్ ఒకటి, పల్సర్ 150 ఒకటి, కె టి ఎమ్ 2000 ఒకటి, టీవీఎస్ అపాచీ ఒకటి మొత్తం తొమ్మిది ద్వి చక్ర వాహనాలను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటి విలువ సుమారు ఎనిమిది లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. అనంతరం ముద్దాయి ని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ముద్దాయి ని అరెస్టు చేసి వాహనాలు రికవరీ చేసినందుకు అరెస్ట్ చేయడంలో చాకచక్యం వహించిన మాచర్ల టౌన్ సిఐ టి. వెంకటరమణ మరియు ఎస్సై వెంకటరావు, ఎస్సై రమేష్ వారి సిబ్బందిని ఉన్నత అధికారులు ప్రశంసించారు.

## మమతల పందిరి సేవలు శ్లాఘనీయం

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి**

మమతల పందిరి సేవలు శ్లాఘనీయం అని గన్నవరం నియోజక వర్గ జన సేన పార్టీ పీఓసి చలమలశెట్టి రమేష్ అన్నారు.

మమతల పందిరి సేవా సమితి అద్వర్యం లో జరిగిన మమతల పందిరి సేవా సమితి వారి ఆద్వర్యం లో గత 2 సంవత్సరాలుగా దాదాపుగా 173 మందికి కుట్టు మరియు జూట్ బ్యాగుల శిక్షణ కార్యక్రమాల వీరవల్లి గ్రామం లో విజయవంతముగా నిర్వహణ అనంతరం స్థానిక దంటగుంట్ల గ్రామంలో సోమవారం నాడు నూతనంగా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చలమలశెట్టి రమేష్ మాట్లాడుతూ మమతల పందిరి ఇప్పటికే వీరవల్లి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా 173 మందికి శిక్షణ అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దిన విషయం అందరికీ తెలిసిన విషయమే మరల ఇప్పుడు దంటగుంట్ల గ్రామం మహిళలు కోరిక మీద ఇక్కడ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్నిఏర్పాటు చేయటం గొప్ప విషయం అని కొనియాడారు. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లంక రమేష్ మాట్లాడుతూ తమ మమతల పందిరి సేవా సమితి ద్వారా ఇప్పటికి 172 సామజిక సేవా





కార్యక్రమాలని నిర్వహించామని అలాగే మహిళా స్వావలంబన కై విజయవంతముగా ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాలని నిర్వహించే క్రమంలో దంటగుంట్ల గ్రామ ప్రెసిడెంట్ యజ్జవరపు రంగారావు, తెలుగు దేశం పార్టీ మండల నాయకులు దయాల రాజేశ్వరరావు, డీ సి చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్ ల చొరవతో దంటగుంట్ల గ్రామంలో ప్రారంభిస్తున్నఅందుకు సంతోషంగా ఉంది అని మరియు వారిని ప్రత్యేకముగా అభినందించారు.

మమతల పందిరి కోఆర్డినేటర్ కరకట్ల రాధికా నాయుడు మాట్లాడుతూ మమతల పందిరి అద్వర్యం లో వచ్చే జూన్ 25 న ఉదయం 10.44 లకు వీరవల్లి గ్రామం లో రాజా రామ్మోహనరావు మరియు బేబీ సరోజినీ దేవి దంపతుల వితరణ సహాయం తో మమతల పందిరి వృద్ధాశ్రమం భూమి పూజ జరగనున్నది అని, ఈ వృద్ధాశ్రమం నిర్వహణ మమతల పందిరి సేవ మార్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని ఆశిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమం లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబ శివరాయల్, ఆశాజ్యోతి మానసిక వికలాంగుల కేంద్రం అధ్యక్షులు శ్రీమతి ఎం మాధవీలత, వడ్డీల్ల లక్ష్మి కుమారి, వడ్డీవాసవి, యాజ్జవరపు శ్రీనివాస్, బంగారమ్మ తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమం లో శిక్షణార్థులు, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కొయ్యూరు తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు.

**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 9**



అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల తహసీల్దార్ పి.మురళీబాబును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆర్టీఐ కార్యదర్శి ఎన్. సూరిబాబు,బకులూరు పంచాయతీ సర్పంచ్ పి.శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను తహసీల్దార్‌కు వివరించగా, ఆయన వాటిని శ్రద్ధగా విని త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని,తహసీల్దార్ సానుకూలంగా స్పందించడంతో సమస్యల పరిష్కారంపై ప్రజల్లో ఆశాభావం వ్యక్తమైందని తెలియజేశారు.ఈ సమావేశం ద్వారా ప్రజాప్రతినిధులు,పరిపాలనా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసినట్లు నాయకులు తెలిపారు.

## పారిశుద్ధ్యం పడకేసింది... రోగాలు పడగ విప్పుతున్నాయి : లంకా గోవిందరాజులు ఆగ్రహం

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ నగరంలోని 29వ డివిజన్ సమస్యల నిలయంగా మారిందని, డివిజన్ లో పారిశుధ్య నిర్వహణ లోపంతో దోమల ఉధృతితో ప్రజలు నరకయాతన అనుభవిస్తూ, రోగాల బారిన పడుతున్నారని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు ధ్వజమెత్తారు.

ఈరోజుస్థానికనేతాజీరోడ్డులోని చంద్ర రాజేశ్వరరావు గ్రంధాలయంలో జమ్ముల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన 29వ డివిజన్ శాఖా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డివిజన్ నిర్మాణ బాద్యులు నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల మొద్దునిద్రతో స్థానిక సిబ్బంది నిర్లక్ష్యం వల్ల డివిజన్లో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యతముగా మారిందని, స్థానిక ప్రజలు చీకటి పడటం ఆలస్యం "దోమల బాబాయ్..





దోమలు!" అంటూ గగ్గోలు పెడుతున్నా, అధికారులు మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సిగ్గుచేటుఅని మున్సిపల్ యంత్రాంగం తక్షణమే స్పందించి దోమల నివారణకు వెంటనే ఫాగింగ్ చేయాలని, డ్రైనేజీల్లో యాంటీ లార్వా మందు పిచికారీ నిర్వహించి దోమల నిర్మూలన చేపట్టాలని డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పారిశుధ్య మెరుగుదలకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.

అలాగే డివిజన్ లోని స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త కృషి చేసి డివిజన్ పార్టీ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భముగా జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శిగా యడ్ల మల్లికార్జునరావు (శివ), సహాయ కార్యదర్శులుగా షేక్ సుభాని, గోగ నవీన్ , కోశాధికారిగా సాంబశివరావు కమిటీ సభ్యులుగా కృష్ణ కుమారి, సూర్యకుమారి, షేక్ సాదిక్ లను ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగిందని తెలియజేసారు.

ఫిబ్రవరి 14 తేదీ రాష్ట్రంలో పేట్రేగిపోతున్న మెడికల్ మాఫియాకి వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జరిగే నిరసన కార్యక్రమంలో డివిజన్ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

## పేదలకు అన్నదానం మహా పుణ్యం
## ఒంటిమిట్ట కాశీ విశ్వేశ్వర ఆలయంలో విశేష అన్నదానం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 9:**

పేదలకుఅన్నదానంచేయడంఎంతో ఆనందదాయకమని, అదిమహాపుణ్యప్రదమనివేల్పులశ్రీనివాసులు పేర్కొన్నారు.

ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన ప్రసిద్ధ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున ఆయన భార్య ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన తండ్రి కీర్తిశేషులు వేల్పుల లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం, ఆయన ధర్మపత్ని శ్రీమతి వేల్పుల లక్ష్మీదేవి ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో పేదలు, అనాధలు, బాటసారులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.

అన్నదాన వితరణ కార్యక్రమాన్ని వేల్పుల శ్రీనివాసులు కుమారులు గోపీచంద్, తనుష్ కుమార్ తమ చేతుల మీదుగా భక్తులకు భోజనం వడ్డించి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

కార్యక్రమం మొత్తం భక్తిమయ వాతావరణంలో సాగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ ధర్మకర్త మహేశ్వరయ్యతో పాటు పలువురు భక్తులు, గ్రామ పెద్దలు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులను భక్తులు అభినందించారు.

## నూగొండపల్లి గ్రామం లో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు

**ఆగిరిపల్లి, ఫిబ్రవరి 09( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం నూగొండ పల్లి గ్రామము లో పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమైన ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ మరియు పోలీసు అధికారులు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, నూజివీడు డీఎస్పీ కె.వి.వి. ఎన్.వి ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ యొక్క ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం నూగొండ పల్లి గ్రామములో "పల్లె నిద్ర" కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ శుభ శేఖర్ చిన్న ఆగిరిపల్లి గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాల వాడకంపై తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. గంజాయి విక్రయించే వారిపై సమాచారం ఉన్నట్లయితే తక్షణమే పోలీసులకు లేదా డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు.

ఇంటి దొంగతనాల నివారణకు ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, వాటి వలన నేరాలను




అరికట్టడంలో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 112 ద్వారా సమాచారం ఇచ్చిన పక్షంలో పది నిమిషాల లోపు పోలీసుల సహాయం అందుబాటు లోకి వస్తుందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 కి సమాచారం అందించిన ఎడల వారు సహాయ సహకారాలు అందిస్తారని, మత్తు పదార్థాల నివారణ కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ఏర్పాటు చేయబడిన ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారాన్ని అందించాలని ప్రజలు వారి యొక్క పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏదైనా విహారయాత్రలకు గాని నదీ ప్రాంతాలకు గాని చెరువుల ప్రాంతాలకు గాని వెళ్ళిన సమయాలలో చాలా జాగ్రత్తగా వహించాలని, ఇళ్ల మధ్య ఆడుకునే సమయాలలో కూడా పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవడంవలనప్రమాదాలనునివారించుకోవచ్చున ని ఈ సందర్భంగా ఎస్ఐ శుభ శేఖర్ పల్లె నిద్ర కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్య భద్రతపై విశ్వాసంపెంపొందించడమేలక్ష్యమని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఈ విధమైన కార్యక్రమాలను కొనసాగించాలని జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై పోలీసులు నిశ్చయించారు.

ప్రజలకు విజ్ఞప్తి మీ ప్రాంతంలో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే ఎస్ఐ గారి యొక్క ఫోన్ నెంబర్ 9440796444 కు తెలియజేయండి.

మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని ఆగిరిపల్లి ఎస్ ఐ కు తెలియ చేసినారు.

## లడ్డూ కల్తీ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా శిక్ష తప్పదు : యార్లగడ్డ





**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

సినీ నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన 'సంకల్ప యాత్ర' సోమవారం నాటికి తిరుపతికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. బండ్ల గణేష్ రాత్రికి అలిపిరిలో బస చేసి, మంగళవారం ఉదయం మెట్ల మార్గం ద్వారా తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకోనున్నారు, ఆపై తన యాత్రను ముగిస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ టీటీడీ లడ్డూ కల్తీ అంశంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. లడ్డూ కల్తీ వ్యవహారంలో ఎంతటి వారు ఉన్నా కూటమి ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని పెద్దలకు తెలియకుండా ఇలాంటి కల్తీ జరిగే అవకాశం లేదని ఆరోపించారు. అప్పటి టీటీడీ బోర్డు కూడా దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

వంద కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా గత ప్రభుత్వం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఆవులు బంగ్లాదేశ్‌కు తరలిపోయాయని సంచలన ఆరోపణలు చేశారు. టీటీడీకి అవసరమైన నెయ్యి కోసం తగినన్ని ఆవులను వృద్ధి చేయాలని ఆయన సూచించారు. వైసిపి నాయకులు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నప్పటికీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, వారు డైవర్ట్ అవ్వరని పేర్కొన్నారు. అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ఆస్తులపై కూడా విచారణ జరపాలని ఒక భక్తుడిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. టీటీడీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, అక్కడ కేవలం హిందువులే ఉండాలని అభిప్రాయపడ్డారు. అలాగే వైసిపి నాయకులకు తెలుగు భాష నేర్పించాలని, బూతులు మాట్లాడే వారిని జైల్లో పెట్టేలా చట్టాలు రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కూడా పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దంపతులు

**గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్**

తిరుమల: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, జ్ఞానేశ్వరి దంపతులు సోమవారం ఉదయం కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.

వీఐపీ బ్రేక్ దర్శనం ద్వారా స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఆలయ నిబంధనల ప్రకారం దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

దర్శనానంతరం యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అందరిపై ఆ దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

తనను గెలిపించిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవ చేసే భాగ్యం కలగాలని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవసరమైన శక్తిని, దీవెనలను ప్రసాదించాలని స్వామివారిని కోరుకున్నారు.



## అభివృద్ధికి కారంపూడి పట్టణం గీటురాయిగా మారింది :- కటికల. బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 9;**

కూటమి ప్రభుత్వహయాంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణం గీటురాయి గా మారిందని టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ వెల్లడించారు. మండల కేంద్రంలోని కాపుల బజారులో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు కింద రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లకు వారు సోమవారం భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు.

**అనంతరం వారు మాట్లాడుతూ ..**

కారంపూడి మండలంలోని ప్రజలు గతంలో ఎన్నడూ చూడని అభివృద్ధిని చూస్తున్నారని., అన్ని ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి లు కట్టుబడి ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బొమ్మిన శేషగిరి , తండా మస్తాన్ జానీ, పలిశెట్టి కొండ, పలిశెట్టి శ్రీను పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారిని తల్లి చెంతకు చేర్చి.

## మానవత్వం చాటుకున్న మాచర్ల పట్టణ సిఐ తురకా వెంకటరమణ




జనసముద్రంన్యూస్, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 8;

బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో పాటు మానవత్వాన్ని చాటుకున్నారు మాచర్ల పట్టణ సీఐ తురకా వెంకటరమణ. దారి తప్పిపోయి ఆందోళనలో ఉన్న ఏడేళ్ల చిన్నారిని గుర్తించి, క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించి అందరి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పల్నాడు జిల్లా లోని గురజాల గ్రామానికి చెందిన పరస ప్రకాష్ కుమార్తె కావ్య (7సం.లు) దారి తప్పిపోయింది.

చిన్నారి ఆచూకీ తెలియక తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్న సమయంలో, విషయం తెలుసుకున్న సీఐ వెంకటరమణ తక్షణమే స్పందించారు. పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేసి, చిన్నారి క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.

అనంతరం చిన్నారి తల్లి పరస అన్నమ్మను పిలిపించి, పాపను ఆమెకు అప్పగించారు. కళ్లెదుట తమ బిడ్డను చూడగానే ఆ తల్లిదండ్రులు ఆనంద బాష్పాలతో సీఐకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రద్దీ ప్రదేశాల్లో మరియు ప్రయాణాల్లో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు.

## బొమ్ములూరు గ్రామంలో ఉచిత మెడికల్ దంత వైద్య సేవలు



బాపులపాడు, గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో ఈరోజు జరిగిన ఉచిత మెడికల్ దంత వైద్య సేవలు పిన్నమనేని డెంటల్ మెడికల్ కాలేజీ వారి సౌజన్యం తో దంత వైద్య ప్రొఫెసర్స్ డా మాధురి, డా పల్లవి సమంత, వారి వైద్య సిబంధి చేత ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. సుమారు గా 220 మందికి గాను దంతాలు శుభ్రపరచడం, దంత సమస్యలు చూడటం, అవసరమైనా మందులు ఇవ్వడం, వైద్య సేవలు పూర్తి ఉచితంగా చెయ్యడం జరుగింది. సమస్య తీవ్రత ను బట్టి కొంత మందికి హాస్పిటల్ కి రమ్మని అక్కడ కూడా పూర్తి ఉచితంగా వైద్యం చేసేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ దయాల రాజేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.. వారితో పాటు ఐజ కోమారెడ్డి రాజేష్, సర్పంచ్ కాటూరు విజయ్ భాస్కర్, పార్టీ ప్రెసిడెంట్ వేగే కృష్ణారావు, సెక్రటరీ గొల్లపూడి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి గండేపూడి నితీష్, ఉపాధ్యక్షుడు దాసరి రాజేష్ దంత వైద్యులు, పంచాయతీ కార్యదర్శి షేక్ మీరా, సచివాలయ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో హెచ్ టీ ఎమ్ ఎల్ పై ఐదు రోజుల వర్క్‌షాప్.




కొయ్యూరు,జనసముద్రం న్యూస్.ఫిబ్రవరి తేది 9

అల్లూరి జిల్లా పీఎంఉషా పథకం లో భాగంగా మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం హెచ్ టీ ఎమ్ ఎల్ పై ఐదు రోజుల వర్క్‌షాప్ సోమవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి. చిట్టబ్బాయి గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. సుధ మాట్లాడుతూ,నేటి డిజిటల్ యుగంలో వెబ్ టెక్నాలజీలపై అవగాహన ప్రతి విద్యార్థినికి అవసరమని తెలిపారు. ముఖ్యంగా హెచ్ టీ ఎమ్ ఎల్ నేర్చుకోవడం ద్వారా వెబ్ డిజైన్,ఐటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ వర్క్‌షాప్‌ను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ వర్క్‌షాప్‌కు కామర్స్ లెక్చరర్ బోండ్ల శేఖర్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండగా,రిసోర్స్ పర్సన్ టి. సత్య వర ప్రసాద్ హెచ్ టీ ఎమ్ ఎల్ కు సంబంధించిన ప్రాథమిక అంశాలపై శిక్షణ అందిస్తున్నారు.హెచ్ టీ ఎమ్ ఎల్ డాక్యుమెంట్ స్ట్రక్చర్,ట్యాగ్స్,అట్రిబ్యూట్స్, ఫార్మాటింగ్ వంటి అంశాలతో పాటు ప్రాక్టికల్ సెషన్ల ద్వారా వెబ్ పేజీల రూపకల్పనపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థినులను ఉత్సాహపరిచారు. 09 నుంచి 13 ఫిబ్రవరి 2026 వరకు నిర్వహించనున్న ఈ హెచ్ టీ ఎమ్ ఎల్ వర్క్‌షాప్ విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని నిర్వాహకులు తెలిపారు.

## నిదానంగా ఊపందుకుంటున్న అల్లాపురం అభివృద్ధి పనులు



కృష్ణాజిల్లా,గన్నవరం మండలం ( ఫిబ్రవరి 9)
:- జనసముద్రం ప్రతినిధి సురేష్

అల్లాపురం గ్రామంలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశానుసారం,గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు నిర్వహణలో, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు పర్యవేక్షణలో గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అల్లాపురం గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న పైపులైనుకు మరమ్మత్తులు నిర్వహించారు.

ఎప్పటినుండో ఈ పైపులైను లీక్ అవడంతో గతంలో అధికారులకు,నాయకులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించలేదని, సదరు పైపులైను సమస్య గురించి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావుకు తెలియపరచగా వెంటనే ఆయన స్పందించి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు తెలియపరచి ఆయన ఆదేశానుసారం, గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు సహకారంతో పైపులైను మరమ్మత్తులు సోమవారం నిర్వహించారని మన్నెం శ్రీనివాసరావును పలువురు గ్రామస్తులు కొనియాడారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న చిన్న చిన్న సమస్యలతో పాటు దళితవాడలో ఉన్న రెండో పక్క డ్రైనేజీని కూడా నిర్మించాలని ఎమ్మెల్యే వెంకట్రావుకు గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా కానూరి శేషు మాధవి నియామకం



గన్నవరం జనసముద్రం ప్రతినిధి సురేష్

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శిగా శ్రీమతి కానూరి శేషు మాధవి నియమితులయ్యారు. తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

తన నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిదా రాజ్, మరియు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామికి శేషు మాధవి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పార్టీ ఆదేశాలను మరియు తనకు కేటాయించిన బాధ్యతలను క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తానని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే కాకుండా, ముఖ్యంగా మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ రాష్ట్ర అధ్యక్షుడిగా:-డా. షేక్ మహబూబ్ వలి




भा० कि० यू० (अ) टिकैत जिन्दाबाद
|| जय श्री राधे ||
जय किसान
भारतीय किसान यूनियन (अ) टिकैत
भारत के किसानों का संगठन
केन्द्रीय कार्यालय - एच ब्लॉक 305 सेक्टर 12 प्रताप विहार
गाजियाबाद 201 009 उत्तर प्रदेश
क्रमांक
मनोनयन प्रमाण - पत्र
रजि० 0834
महोदय/महोदया,
सर्वश्री/श्रीमती Mahaboobvali Shaik पुत्र/पत्नी Ismael
ग्राम/मोहल्ला Mahammad Nagar विकास खण्ड तहसील Markapur जनपद Markapuram
State president Andhra Pradesh पद पर विराजमान/अधिकृत इस आशा व विश्वास के साथ किया जाता है कि आप भारतीय किसान यूनियन (अ) टिकैत के नीति व सिद्धान्त का पालन एवं जाति धर्म के भेद-भाव से ऊपर उठकर यूनियन के हित में कार्य करेंगे । सधन्यवाद !
दिनांक 08/02/2026
पदाधिकारी बनने वाले के हस्ताक्षर
पदाधिकारी बनाने वाले के हस्ताक्षर

మార్కాపురం ఫిబ్రవరి 9 (జనసముద్రం న్యూస్)

భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ షేక్ మహబూబ్ వలిని నియమించారు.

ఈ మేరకు జాతీయ నాయకత్వం ఆయనకు అధికారిక నియామక పత్రాన్ని అందజేసింది.

ఈ సందర్భంగా సంఘ జాతీయ అధ్యక్షుడు, ఉత్తరప్రదేశ్ మాజీ రాజ్య మంత్రి చౌదరి ఫిదా హుసేన్ డా. షేక్ మహబూబ్ వలికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రస్తుతం ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా కొనసాగుతున్న డా. షేక్ మహబూబ్ వలి, సామాజిక సేవా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తూ పలు జాతీయ స్థాయి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్, యోగ్దానం సహర సమితి, కరప్షన్ ఫ్రీ ఇండియా, స్వర్ణిమ్ భారత్ సమాజ్ కళ్యాణ్ ఫౌండేషన్ సంస్థలకు ఆయన ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అలాగే ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్‌కు భారత ఉపాధ్యక్షుడిగా, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్‌గా సేవలందిస్తున్నారు.

ప్రజాసేవా కార్యక్రమాల ద్వారా విశేష గుర్తింపు పొందిన ఆయనకు తాజాగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడాన్ని సంఘ నేతలు విశేషంగా అభివర్ణిస్తున్నారు.

ఈ నియామకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ రంగంపై అవగాహన కార్యక్రమాలకు మరింత బలం చేకూరుతుందని సంఘ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల హక్కుల పరిరక్షణకు డా. షేక్ మహబూబ్ వలి కృషి చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు, రైతు సంఘ ప్రతినిధులు, కార్యకర్తలు డా. షేక్ మహబూబ్ వలికి అభినందనలుతెలుపుతూశభాకాంక్షలుతెలియజేశారు.

## రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్ వృత్తికి దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఏపి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల
రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 09,

తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి, యువతను ఒకే తాటిపైకి తీసుకువచ్చేందుకు నిరంతరం కృషి చేసిన వ్యక్తి, నాకు అత్యంత ఆప్తులు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మినేని మోహన్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వార్త నాకు తీవ్ర విషాదాన్ని కలిగించింది.

ఈ సంఘటన హృదయ విదారకం మోహన్ కేవలం ఒక పదవిలో ఉన్న నాయకుడు మాత్రమే కాదు, పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని నడిచిన నిజమైన కార్యకర్త.యువతలోరాజకీయచైతన్యంపెంపొందించేందుకు, తెలుగుదేశం పార్టీ ఆశయాలను గ్రామ గ్రామాన విస్తరించేందుకు ఆయన చేసిన సేవలు మరువలేనివి. ఎలాంటి పరిస్థితులలోనైనా పార్టీ కోసం ముందుండి పనిచేసే ధైర్యం, నిబద్ధత, సేవాభావం ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకలు తెలుగు యువత బలోపేతానికి ఆయన చేసిన కృషి అమూల్యం, యువ నాయకులను ప్రోత్సహిస్తూ, వారికి మార్గనిర్దేశం చేస్తూ, సంస్థాగత నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి, ముఖ్యంగా యువత విభాగానికి తీరని లోటు. ఈ లోటును భర్తీ చేయడం అసాధ్యం ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. భగవంతుడు వారికి ఈ అపారమైన మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, మోహన్ ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.

## లేబర్ కోడ్లు రద్దు చేయాలి

## సీఐటీయూ ఆధ్వర్యంలో కొయ్యలగూడెంలో ప్రచార జాత



జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల
రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 09,

లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం మండల కేంద్రంలో ప్రచార జాత నిర్వహించారు. ఈ ప్రచార జాత కొయ్యలగూడెం పట్టణం నుంచి కన్నాపురం వరకు సాగింది, ఈ సందర్భంగా వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కొయ్యలగూడెం పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక పేదలు వలసలు వెళ్లకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ చట్టం పేదల జీవనాధారమని, దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు, సీఐటీయూ జిల్లా నాయకులు పి. సూర్యారావు మాట్లాడుతూ, వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ పథకాన్ని రద్దు చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో ఏర్పడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీలకు రోజుకు రూ.800 వేతనం ఇవ్వాలని కోరారు.

సీఐటీయూ జిల్లా కార్యదర్శి యమ్. నాగమణి మాట్లాడుతూ, 2005లో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టం పేదల జీవనాధారమని పేర్కొన్నారు. 2026 నాటికి పేదలకు ఉపాధి దూరం చేయాలనే ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారు. పని దినాలను పెంచినట్లు చెబుతూ తగిన బడ్జెట్ కేటాయించకపోవడం కార్మికులను మోసం చేయడమేనని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులు కేటాయించి నిరంతర ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు విమల మాట్లాడుతూ, ఐసిడిఎస్‌కు సరిపడా నిధులు కేటాయించకపోవడంతో 2014 నుంచి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనాలు పెరగలేదని తెలిపారు. అలాగే 2017 నుంచి లబ్ధిదారుల ఆహార నిధులు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోషణ్ ట్రాకర్‌కేవైసీ యాప్ ద్వారా అంగన్వాడీలపై వేధింపులు పెరిగాయని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, రైస్ మిల్, బజార్జట్, ఆటో వర్కర్స్ సహా వివిధ కార్మిక రంగాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. శిరీష, శ్రీదేవి, కే. సీతారాములు, సత్యనారాయణ, రమేష్, సురేష్, ఎస్కా రహీమ్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

## పట్లవీడు-ముటుకూరు సర్వీస్ బస్సును ముటుకూరు లోని ఎస్సీ కాలనీ చివర వరకు నడపాలి : కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి



జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం,
దుర్గి మండలం, ఫిబ్రవరి 9;

పల్నాడు జిల్లా మాచర్ల ఆర్టీసీ డిపో నుండి వెల్దుర్తి మండలంలోని మండాది, పట్లవీడు, ఎర్రబాలెం మీదుగా దుర్గి మండలంలోని ముటుకూరు వెళ్ళు పట్లవీడు-ముటుకూరు సర్వీస్ బస్సు ను ముటుకూరులో గ్రామం లోని ఎస్సీ కాలనీ చివర పెట్రోల్ బంక్ వద్ద బస్ స్టాఫ్ వరకు నడపాలని బస్సు అక్కడికి వచ్చేలా చూడాలని, అక్కడ ప్రయాణికులను ఎక్కించుకోవాలని కోరుతూ సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మాచర్ల డిపో మేనేజర్ మరియు మాచర్ల సూపరింటెండెంట్ మురళికి పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కె.ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతిరోజు మాచర్ల నుండి పట్లవీడు-ముటుకూరు సర్వీస్ గల బస్సు ముటుకూరు లోని బ్రహ్మంగారి గుడి వద్ద వరకే వచ్చి తిరిగి మాచర్లకు వెళుతుందని, వాస్తవంగా అక్కడ నుండి ఎస్సీ కాలనీ అర కిలోమీటర్ దూరం మాత్రమే ఉంటుందని, ఎస్సీ కాలనీ ప్రయాణికులు అక్కడ బస్సు దిగి ఇళ్లకు వెళ్ళటానికి ఇబ్బందులు పడుతున్నారని, ప్రధానంగా వృద్ధులు, గర్భిణీలు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఎస్సీ కాలనీ ప్రయాణికులు బస్సు ఎక్కడానికి అక్కడకి రావాలన్న ఇబ్బందులు పడుతున్నారని, గతంలోనే ఎస్సీ కాలనీ చివర బస్సు ఆగటానికి బస్ స్టాప్ ఏర్పాటు చేయబడటం జరిగిందని, అక్కడే బస్సు మలుపుకోవడానికి స్థలం కూడా అనుకూలంగా ఉంటుందని, ఈ సమస్యను పరిష్కరించాలని,

ఎస్సీ కాలనీ ప్రయాణికుల మేలుకోరి వెంటనే పట్లవీడు ముటుకూరు సర్వీస్ గల బస్సు ఎస్సీ కాలనీ చివర వరకు వచ్చేలాగా, అక్కడ ఆగి ప్రయాణికులను ఎక్కించుకొనేలాగా చూడాలని ఆయన కోరారు.

ఈ సమస్య పై ఏపీఎస్ఆర్టీసీ మాచర్ల డిపో సూపరింటెండెంట్ మురళి సానుకూలంగా స్పందించి, పై అధికారులకు నివేదించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. విజ్ఞాపన పత్రం అందజేసిన వారిలో దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి, దళిత సీనియర్ నాయకుడు పరిమళ్ళ రాజారావు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09 :**
మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అర్జీలను స్వీకరించారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, సర్వే ఏ డి భరత్ కుమార్, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.....**
.ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడంజరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని,





వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 345 అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**
కురబలకోట మండలం తెట్టు గ్రామ పంచాయతీ పరిధి లోని పూజారివారిపల్లి కు చెందిన తలారి రెడ్డమ్మ అనే వృద్ధ మహిళ తన రేషన్ కార్డు 2023 సంవత్సరంలో రద్దు కావడంతో ఉచిత బియ్యం పొందలేక పోతున్నానని, అలాగే రేషన్ కార్డు లేకపోవడం వల్ల పింఛన్కు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని, తన పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని నూతన రేషన్ కార్డు మంజూరు చేయడంతో పాటు పింఛన్ మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ను కోరారు.

కురబలకోట మండలం కోటవారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రమద్దు వారి పల్లెకు చెందిన వై. నరసింహులు నాయుడు సర్వేనెంబర్ 1458 లో 1.75 విస్తీర్ణం గల భూమి తనకు చెందిన భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియలో తాను సాగు చేస్తున్న భూమి తనదికాదని వీఆర్ఓ మరియు మండల సర్వేయర్ తెలిపారని,ఈ నేపథ్యంలో, సంబంధిత రికార్డులను పరిశీలించి, వీఆర్ఓ లేదా సర్వేయర్ సమక్షంలో మళ్లీ రీసర్వే నిర్వహించి తనకు చెందిన వాస్తవ భూమి స్థలాన్ని చూపించాలని జాయింట్ కలెక్టర్ను కోరారు.

ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్ గారికి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# గంగమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తాం

- జాతరలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు .
- చాందిని బండ్లు ఎత్తు తగ్గించి కట్టుకోవాలి .
- గంగమ్మ జాతర లో డ్రోన్ సీసీ కెమెరాల పర్యవేక్షణ
- లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణంరాజు నాయక్

**లక్కిరెడ్డిపల్లి, జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9**
ఈ నెల 18,19 న జరగబోవు గంగమ్మ జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూస్తామని జాతరలో బెల్టు షాప్ లు ఏర్పాటు చేసి మద్యం విక్రయించిన, మద్యం సేవించి వాహనాలు నడిపినా కఠిన చర్యలు తప్పవనిలక్కిరెడ్డిపల్లి సీ.ఐ. కృష్ణంరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ అమ్మవారికి చాందిని బండ్లు కట్టే మొక్కుబడి ఉన్న భక్తులు నిబంధనల మేరకు ఎత్తు తగ్గించి కట్టుకోవాలన్నారు. చాందిని బండ్లు కట్టుకునే వారు ముందస్తుగా పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు.

గంగమ్మ జాతరలో అశ్లీల నృత్య ప్రదర్శనలు,రికార్డ్ డాన్సులు, మైకులు,సౌండ్ బాక్సు వంటివి ఏర్పాటు చేసిభక్తులనుఇబ్బందులకు గురి చేయకూడదన్నారు.



అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.జాతరలో 20 పై బడి సీసీ కెమెరాలు, రెండు డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలోదొంగతనాలు,మద్యంవిక్రయాలు,పేకాట వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, వాహన దారులు పోలీసులకు సహకరించాలని అన్నారు.జాయింట్ వీల్ యాజమాన్యం ఫిట్ నెస్ అనుమతులు తీసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

సామాన్య భక్తులకు సులభతరంగా అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఆలయం ముందు భాగం నుంచి భారీకేడ్లను ఏర్పాటు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సూచించారు. వేంపల్లి, పులివెందుల,రాయచోటి నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు ఈ ఏడాది తాసిల్దార్ కార్యాలయం ద్వారా జాతరలోకి అనుమతించబడతాయని, పేరం వారి పల్లె వద్ద బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చాందిని బండ్లు మర్రిచెట్టు మార్గం ద్వారా మాత్రమే జాతర లోకి ప్రవేశం ఉంటుందన్నారు. కడప రాయచోటి మార్గం నుండి వచ్చే బస్సులు చిట్లూరు మార్గం ద్వారా జాతర సమీపంలోని యనమలవాండ్లపల్లి వరకు అనుమతించబడతాయన్నారు.

జాతరలో శోబాల్ జూదం వంటి వాటిపై ప్రత్యేకంగా నిఘా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడతామన్నారు. ఈ ఏడాది విఐపి పాసులు రద్దు చేయడంతో ప్రతి ఒక్కరు కూడా రూపాయలు 300 టికెట్లతో అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఆలయ కమిటీ తీసుకువచ్చింది అన్నారు. జాతర ప్రాంగణం చుట్టుపక్కల ఎక్కడ కూడా బాణాసంచా పేలుడుకు అవకాశం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చంద్ర, రెడ్డి శేఖర్, గంగయ్య, ఆలయ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎన్జిజివో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన వై. ప్రసాద్ యాదవ్



**లక్కిరెడ్డిపల్లి ,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9**
ఆదివారం జరిగిన ఏపీ ఎన్జిజివో రాష్ట్ర కార్య వర్గ ఎన్నికలు విజయవాడ ఎన్ జి వో భవన్ నందు జరిగాయి రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి డీవీ రమణ కార్యవర్గం లో ఉమ్మడి కడప జిల్లా నుండి నాల్గొసారి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ ను ఎన్నుకున్నరు. గతం లో లక్కిరెడ్డిపల్లి ఎన్ జి వో అధ్యక్షులుగా 25 సంవత్సరాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 9 సంవత్స రాలు ఉద్యోగుల సంక్షేమం కోసం పని చేసారు. ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తిరిగి నన్ను నల్గొవ సారి రాష్ట్ర కార్యవర్గం లో అవకాశం కల్పించిన కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ అన్న కి, ప్రధాన కార్యదర్శి డివి రమణ అన్నకి, ఉమ్మడి కడపజిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు అన్నకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేశారు, కడప, అన్నమయ్య జిల్లాల నుండి నన్ను రాష్ట్ర కార్యవర్గం అవకాశం కు ప్రపోజ్ చేసిన కడప అధ్యక్షులు బి. శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం వేణుగోపాల్



రెడ్డి,జిల్లా కార్యదర్శులు నిత్య పూజయ్య, వాసన్, జిల్లా, తాలూకా కార్యవర్గ సభ్యులుకు, ఉద్యగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.రాష్ట్ర, అధ్యక్షులు,విద్యా సాగర్ ప్రధాన కార్యదర్శుల రమణ ఇప్పటికే ప్రభుత్వం నుండి15 వేల కోట్లు, డి ఏ బకాయిలు ఇపించారాని తెలియ జేస్తూ ఇంకా ఉద్యోగుల కు రావాల్సిన డిమాండ్స్ సాధనలో, సమస్యలు పరిస్కారం లో నా వంతు కృషి చేస్తానని తెలియ జేశారు. కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు వారి కార్యవర్గం ఆధ్వర్యంలో విజయవాడలో ఘనశీ గా గజమాలతో సన్మానించారు.

నాలుగో సారి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రాయచోటి నియోజకవర్గం నుంచి ముఖ్యంగా లక్కిరెడ్డిపల్లె పరిసర ప్రాంతాల నుంచి వై ప్రసాద్ యాదవ్ బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారాఫోన్లద్వారాశభాకాంక్షలుతెలియజేస్తున్నారు

# సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి కి మీడియా ఆఫ్ ది ఇయర్ 2026" అవార్డు అందజేత



**బేస్తవారిపేట ఫిబ్రవరి 9 (జనసముద్రం న్యూస్)**
విజయవాడలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో, డిజిటల్ మీడియా రంగంలో సిద్ధం సేవ న్యూస్ అందిస్తున్న నిస్వార్థ సేవలు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, నిష్పక్షపాత జర్నలిజం, సామాజిక బాధ్యతతో కూడిన వార్తా ప్రసారం వంటి అంశాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.

అవార్డు స్వీకరించిన అనంతరం మంచా. సాయి మాట్లాడుతూ,

ఈ గౌరవం సిద్ధం సేవ న్యూస్కు పని చేస్తున్న ప్రతి జర్నలిస్టు, సిబ్బంది కృషికి దక్కిన గుర్తింపని తెలిపారు. భవిష్యత్తులో మరింత బాధ్యతతో, ప్రజల గొంతుకగా నిలిచే విధంగా సిద్ధం సేవ న్యూస్ సేవలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డిజిటల్ న్యూస్ మీడియా అసోసియేషన్ ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు, అభిమానులు పాల్గొని మంచా. సాయి ని అభినందించారు.

# సొసైటీ ప్రెసిడెంట్ ని కలిసిన మర్కాపురం జిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాను

**త్రిపురాంతకం ఫిబ్రవరి 9 (జనసముద్రం న్యూస్)**
షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు కాటమాల చెన్నకేశవులు ని కంభంలో తన ఆఫీసులో కలిసిన మార్కాపురం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు గొట్టిముక్కల యోహాన్ బొందలపాటి లింగరాజు భీమరాజు తదితరులు పాల్గొన్నారు.





# ప్రతినెల పీఎం ఎస్ఎంఏ కార్యక్రమానికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు

- అన్నప్రసాద భోజనాల అందించిన శాశ్వతదాత సముద్రాల ప్రకాష్ (ఖుషూ) ధర్మపత్ని రేణుక
- శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఫిబ్రవరి 9;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు ప్రతినెలా 9వ తేదీన గర్భిణీ స్త్రీల కొరకు పి.ఎం.ఎస్.ఎం.ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఆశా వర్కర్లు, పేషెంట్లు, ఏఎన్ఎంఎస్ లు, ఎంఎల్ హెచ్ పి ఎస్ లు, స్టాఫ్ కు 200 మందికి అన్న ప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన దాతలు సముద్రాల ప్రకాష్(యుఎస్ఏ) ధర్మపత్ని రేణుక కూతురు శృతి, కుమారుడు శ్రీకర్, సహకారంతో అన్న ప్రసాద భోజనాలు అందించడం జరిగింది. వెలుగూరి శేషారావు ధర్మపత్ని భారతి పర్యవేక్షణలో ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు ఆతుకూరి అంజని, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, పల్లా పద్మ, బళ్లారి పార్వతి, బచ్చు నాగమణి, వూటుకూరి వెంకాయమ్మ, కోట వరలక్ష్మి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు డాక్టర్ లక్ష్మీ మౌనిక, డాక్టర్ రమ్య సి హెచ్ ఓ కే. మల్లయ్య, సూపర్వైజర్ మస్తాన్ వలి , హెల్త్ అసిస్టెంట్ ఎం లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేయాలి అర్ధవీడు మండలంలో రైతులకు అవగాహనా కార్యక్రమం






**అర్ధవీడు ఫిబ్రవరి 9 (జనసముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలంలోని మాగుటూరు, రంగాపురం, వెలగలపాయ గ్రామాలలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి వి.వి. శేషమ్మ ఆధ్వర్యంలో భూసార పరీక్షా ఫలితాల కార్డుపై రైతులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన ఎరువులను వినియోగించాలన్నారు.
సేంద్రియ, జీవన ఎరువుల ప్రాముఖ్యత, పంట అవశేషాలను కాల్చడంవలనకలిగే నష్టాలు వివరించారు. పంటలు వేసేముందు జనుము, జీలుగ, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులను వినియోగిస్తే నేల సారవంతం పెరుగుతుందని తెలిపారు.

అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, సమస్యాత్మక భూముల సంరక్షణపై కరదీపికలను రైతులకు అందజేశారు. మండల వ్యవసాయాధికారి జి. శివగంగ ప్రసాద్ ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, ఏపీ ఎఫ్.ఆర్. యాప్ గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు అదనపు ఎస్పీ





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09:**
అన్నమయ్య జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసుఅధికారులు ఏమాత్రం అలసత్వం వహించరాదు, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'కు పెద్ద స్పందన లభించింది.

అదనపు ఎస్పీ శ్రీ.యం.వెంకటాద్రి ఫిర్యాదుదారులతో నేరుగామాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. అర్జీలపై తక్షణమే విచారణ జరిపి, న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఫోన్లో ఆదేశించారు. తీసుకున్న చర్యల నివేదికను వెంటనే జిల్లా పోలీసుప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

జిల్లా కేంద్రానికి రాలేకపోయిన ప్రజలు తమ ఫిర్యాదులను దగ్గరలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ లేదా సబ్ డివిజన్ కార్యాలయాలలో కూడా ఇవ్వవచ్చని, వాటిని కూడా 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో న్యాయం అందిస్తామని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు.


# కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తనిఖీ



**కొమరోలు, ఫిబ్రవరి 9,(జనసముద్రం న్యూస్)**
కొమరోలు మండలం రాజుపాలెం కేజీబీవీ జూనియర్ కళాశాలను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు, బోధన విధానం,వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కళాశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించి విద్యార్థినులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# బి.కొత్తకోట లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సచివాలయ ఉద్యోగి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09:-**
స్థానిక బైపాస్ రోడ్ లోని తన ఇంటిలో ఇవాళ ఉదయం ఆత్మహత్య చేసుకున్న 1వ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం. మృతుడి స్వస్థలం రామసముద్రం ఇటీవల బదిలీల్లో భాగంగా బి.కొత్తకోట వచ్చిన సుబ్రహ్మణ్యం మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు. ఘటనా స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలపై బి.కొత్తకోట పోలీసులు ఆరా తీస్తున్నారు.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## పురిటి బిడ్డను అట్ట బాక్సులు పెట్టి హంద్రీనీవాకాలువలో వదిలేసిన కసాయి తల్లి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09:-**

అన్నమయ్య జిల్లాలో అమానుష ఘటన వెలుగు చూసింది. జిల్లా కేంద్రం మదనపల్లి మండలం, కోళ్లబైలు వద్ద ఉండే హంద్రీనీవా కాలువలో ఒక్కసారి తల్లి అప్పుడే పుట్టిన బిడ్డను అట్టబాక్సులో పెట్టి హంద్రీనీవా కాలవలు వదిలేసింది. నీటిలో కొట్టుకు వచ్చిన అట్టపెట్టెను స్థానికులు వెలికి తీసి, పరిశీలించగా అప్పుడే పుట్టిన బిడ్డ ఉండటాన్ని చూసి అవాక్కయ్యారు. అయ్యో అప్పుడే ఈ పసికందుకు నూరేళ్లు నిండిపోయాయా దేవుడా అంటూ బాధ పడ్డారు.

## అనపర్తి నియోజకవర్గంలో రూ.57.16 కోట్లతో జల జీవన్ మిషన్ పనులకు శ్రీకారం



**జనసముద్రంన్యూస్:అనపర్తి కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:09**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించాలనే లక్ష్యంతో రూ.57.16 కోట్ల వ్యయంతో జల జీవన్ మిషన్ ద్వారా రక్షిత తాగునీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రూ.11.70 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న "అమరజీవి జలధార" తాగునీటి సరఫరా ప్రాజెక్టు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఈ ప్రాజెక్టు ద్వారా మండలంలోని గ్రామాలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రానుందని, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు,అనపర్తి నియోజకవర్గం, బిక్కవోలు మండలానికి చెందిన కూటమి నాయకులు, బిక్కవోలు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో ప్రజల కొనుగోలు శక్తి క్షీణించింది మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర విమర్శలు..



**జనసముద్రంన్యూస్:అనపర్తి,కర్రిదుర్గారెడ్డి,ఫిబ్రవరి 09:**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కూటమి ప్రభుత్వ విధానాలపై, స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయిందని ఆయన ఆరోపించారు. గతంలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో కులమతాలకు అతీతంగా అర్హులందరికీ అందించిన సంక్షేమ పథకాలు ప్రస్తుతం నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలు సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ వంటి పండుగలను కూడా సంతృప్తికరంగా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, బజార్లు కళావిహీనంగా మారాయని విమర్శించారు. ఒకవైపు ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా, మరోవైపు ఎమ్మెల్యే తన జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు.

అనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిసాయని, మద్యం బాటిల్‌పై రూ.20 నుంచి రూ.50 వరకు అదనపు వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు. కల్తీ మద్యం, అక్రమ బెల్టు షాపుల కారణంగా యువత ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

గతంలో క్యాన్సర్ కేసులపై మాట్లాడిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, తన పాలనలో మద్యం కారణంగా ఎంతమందికి లివర్, గుండె సంబంధిత వ్యాధులు వచ్చాయో డోర్ టు డోర్ సర్వే చేయించాలని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి, మిగిలిన కాలంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాచర్ల పట్టణంలో వేగవంతం గా జరుగుతున్న సీసీ రోడ్డు పనులు : కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 9;**



మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కృషితో మాచర్ల పట్టణం లో నూతన సీసీ రోడ్డు పనులు వేగవంతం గా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు తెలిపారు.

ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ.. ఇది మంచి ప్రభుత్వం అని, నారా చంద్రబాబు నాయుడు పరిపాలన లో రాష్ట్రం, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృషి తో మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్నాయని అన్నారు.

## సచ్ఛాంధ్రస్వర్ణంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు పారిశుధ్య సామగ్రి పంపిణీ




**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,ఫిబ్రవరి:09**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు ఎంపీడీఓ కార్యాలయంలో "సచ్ఛాంధ్ర - స్వర్ణంధ్ర" కార్యక్రమంలో భాగంగా అరికిరేవుల, మెళ్ళూరు మరియు ఇల్లపల్లి గ్రామ పంచాయతీలకు పారిశుధ్య నిర్వహణ కోసం అవసరమైన తడి చెత్త, పొడి చెత్త టబ్బులు మరియు చెత్త ట్రాలీలను పంపిణీ చేశారు.

ఈ సామగ్రిని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. గ్రామాల్లో పరిశుభ్రతను మరింత బలోపేతం చేయడం, చెత్త వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేయడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పందలపాకలో ఆంజనేయ స్వామి విగ్రహ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దంపతులు



**జనసముద్రంన్యూస్: బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి,ఫిబ్రవరి 09:**

తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలోని బుడతల మావిడాడ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ వార్షికోత్సవం సోమవారం (09-02-2026) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మరియు ఆయన సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు వారిని సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ఆధ్యాత్మక కార్యక్రమాలు తిలకించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై పలు సూచనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కర్రి గీత సతీష్ కుమార్, సత్తి హరిప్రసాద్ రెడ్డి, పడాల వీర్రాఘవ రెడ్డి, రొంగల వెంకటేశ్వరరావు, గొలుగూరి సత్యనారాయణ రెడ్డి (అబ్బు), పడాల దుర్గా రెడ్డి, పాలచర్ల అబ్బు, వంక శ్రీను, పడాల అబ్బులు రెడ్డి, పడాల వెంకటరెడ్డి (మాస్టర్), గొలుగూరి తాతారెడ్డి, పడాల కృష్ణారెడ్డి తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ అధ్యక్షుడిగా షైక్ అబ్దుల్ రబ్బానీ

**అర్ధవీడు ఫిబ్రవరి 9 (జనసముద్రం న్యూస్)**



మార్కాపురం జిల్లా సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ అధ్యక్షుడిగా షైక్ అబ్దుల్ రబ్బానీ ఢిల్లీ అసోసియేషన్ నియమించింది.

ఈ సందర్భంగా ఆయనకు అధికారిక నియామక పత్రం అందజేశారు.

షైక్ అబ్దుల్ రబ్బానీ మాజీ సైనికుడిగా దేశ సేవలో కీలక పాత్ర పోషించారు. అలాగే గతంలో ప్రకాశం జిల్లా మాజీ సైనికుల సంఘం జనరల్ సెక్రటరీగా, అర్ధవీడు మండలం మైనారిటీ సంఘం నాయకుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలు అందించారు.

ప్రజాసేవలో ఆయన అనుభవం, నిబద్ధతను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారని ఢిల్లీ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ నియామకం ద్వారా జిల్లా స్థాయిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతనంగా గంగమ్మ దేవాలయ చైర్మన్గా ఎన్నికైన సోడి వెంకటేశ్వర్ల కు శుభాకాంక్షలు తెలియజేసిన మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9**





లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లి గ్రామం గొల్లపల్లికి చెందిన గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు యాదవ్ శ్రీ అనంతపురం గంగమ్మ తల్లి నూతన చైర్మన్ గా ఎన్నికైన శుభ సందర్భంగా... వెంకటేశ్వర్లు యాదవ్ ని దుశ్శాలువతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్

చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతను ఇచ్చినటువంటి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి, మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి, మౌర్యా రెడ్డికి, లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కి మరియు లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం నాయకులకి కార్యకర్తలకి ఎప్పుడు రుణపడి ఉంటాను అని తెలుపుతూ ఈ పదవిని ఒక బాధ్యతగా స్వీకరిస్తూ నాపైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపాడు జరగబోవు గంగమ్మ జాతరకు నా శక్తివంచన లేకుండా దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే శ్రీనివాసులు సూచనల అనుసరించి మన మండిపల్లి సోదరుల సహకారంతో మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సారథ్యంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా జాతరను ఘనంగా జరుపుతామని తెలియజేశాడు

లిశుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ ఎంపీపీ టీ ఉమాపతి రెడ్డి సర్పంచులు లక్ష్మీనారాయణ, కేశవయ్య, క్లస్టర్ కో కన్వీనర్ బోనాల ధన,టిడిపి నాయకులు కావలి ఆంజనేయులు, బాలే పెద్ద రెడ్డయ్య యాదవ్,మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ, కట్టమీద ఆంజనేలు వేద మూర్తి రెడ్డి, రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు సహదేవ, నాగ మల్లయ్య నాయుడు, హేమంత్, రవిశంకర్, రాజా, ఆదిమూలం గంగయ్య, పూజారి రెడ్డి శేఖర్, తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య, ధర్మారెడ్డి, వట్టికాల వెంకటరమణ, తదితరులు ఉన్నారు

## రామ్మోహన్ బౌతిక కాయానికి నివాళులు అర్పించిన రెడ్డెయ్య యాదవ్, పోలిరెడ్డి సుబ్బారెడ్డి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9**



లక్కిరెడ్డి పల్లె కు చెందిన (ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)గా విధులు నిర్వహింస్తున్న రామ్మోహన్ మృతి చెందిన విషయం తెలిసి వారి స్వగృహం వెళ్లి బౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన అటవీ శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య యాదవ్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి

ఈ కార్యక్రమంలో బడుగు వాసు మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,గురుమూర్తి, ధర్మారెడ్డి, మాజీ డీలర్లు వెంకటేష్ రామయ్య తదితరులు పాల్గొన్నారు

## సీతానగరం మండలంలో "స్మార్ట్ పోలీసింగ్"



**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 9, జనసముద్రం న్యూస్ :**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు 'స్మార్ట్ పోలీసింగ్' వేగవంతమైంది. ఇందులో భాగంగా సోమవారం సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు డ్రోన్ ద్వారా పర్యవేక్షణ చేపట్టినట్లు ఎస్ఐ డి. రామ్ కుమార్ తెలిపారు. నార్త్ జోన్ డీఎస్పీ వై. శ్రీకాంత్, కోరుకొండ సీఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి పర్యవేక్షణలో తన సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు నిర్వహించమని ఎస్ఐ రామ్ కుమార్ తెలిపారు. డ్రోన్ వ్యూ ద్వారా ట్రాఫిక్ జామ్‌లను గుర్తించి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని, ఇదే క్రమంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారిని డ్రోన్ సాయంతో గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## నేడు కాటవరం, జాలిముడి గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత

**తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం, సీతానగరం మండలం, ఫిబ్రవరి 9, జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని కాటవరం, జాలిముడి గ్రామాల్లో మంగళవారం (నేడు)విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం పనుల కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.పి.బి. నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిధిలోని గృహ, వాణిజ్య మరియు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు

ఈమార్పునుగమనించి సహకరించాలనిఆయన కోరారు.

## కోడి మాంసం ప్రియులు..గుండెలు తల్లడిల్లే వార్త

- జాగ్రత్తగా ఉండకపోతే ఆరోగ్యానికే ముప్పు....బీ కేర్ ఫుల్.
- మళ్ళీ విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ.

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09:-**

అన్నమయ్య జిల్లా సదుం మండలంలో బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. అమ్మగారిపల్లి, కంభంవారిపల్లి, పుట్టవారిపల్లి గ్రామాల్లోని పౌల్ట్రీ ఫారాల్లో గత వారం రోజుల్లో సుమారు 24 వేల నుంచి 28 వేల కోళ్లు మృతి చెందాయి.

భోపాల్‌లోని ల్యాబ్‌లో పరీక్షల అనంతరం బర్డ్ ఫ్లూ వైరస్ ఉన్నట్లు నిర్ధారణ అయింది.

కేంద్ర పశుసంవర్ధక శాఖ కూడా దీనిని ధృవీకరించింది. అధికారులు అప్రమత్తమై, మృతి చెందిన కోళ్లను సురక్షితంగా పూడ్చి, వైరస్ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు భయపడవద్దని అధికారులు భరోసా ఇస్తున్నారు.

## రాయచోటిలో ఘనంగా 'సుమన్ టీవీ' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ!





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 9**

అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలువీడు రోడ్డు లోని టీడీపీ కార్యాలయం వేదికగా సుమన్ టీవీ 2026 నూతనసంవత్సర క్యాలెండర్‌ను రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులుసుగవాసిప్రసాద్‌బాబుఘనంగా ఆవిష్కరించారు


సుగవాసి ప్రసాద్ బాబు క్యాలెండర్‌ను విడుదల చేసి, సుమన్ టీవీ యాజమాన్యానికి మరియు మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

సమాజ హితం కోరే జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ఎలక్ట్రానిక్ మీడియా ముందుండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సుమన్ టీవీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి కి వచ్చే ముదిరాజ్ భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరిన రోటం భూపతి ముదిరాజ్

**జనసముద్రంన్యూస్, శ్రీశైలం, ఫిబ్రవరి 9;**





నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలోని శ్రీశ్రీశ్రీ పురూరవ వంశ ముదిరాజ్ తెనుగు (కోలి) నిత్యాన్నదాన సమాజానికి వచ్చే భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని సమాజం అధ్యక్షులు రోటం భూపతి ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. భూపతి మాట్లాడుతూ.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, వారికి నివాస వసతి, భోజన వసతులు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం 20 నుంచి 25 వేల వరకు మన ముదిరాజు తెలుగు కోలి బంధువులు వస్తారని, ఎక్కువ సంఖ్యలో పాల్గొని మన సమాజాన్ని సందర్శించి ఇంకా అభివృద్ధి చేయాలని ,మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఆ పరమేశ్వరుని దర్శనం మహా పుణ్యం అని తెలియజేశారు.



## మదనపల్లె వద్ద క్వారీ గుంతలో పడి బాలుడు గల్లంతు ముమ్మరంగా గాలిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారులు

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఫిబ్రవరి 09:**

మదనపల్లి మండలంలోని పోతపోలు గ్రామం, జబ్బల క్వారీ లో 14 ఏళ్ల మహమ్మద్ అన్నాస్ ప్రమాదవశాత్తు పడిపోయాడు. సోమవారం ఉదయం సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక అధికారి శివప్ప తన సిబ్బందితో వెళ్లి ముమ్మరంగా గాలిబచ్చేర్లు చేపట్టారు. ప్రస్తుతం బాలుడి ఆచూకీ లభించకపోవడంతో శోధన కార్యకలాపాలు కొనసాగుతున్నాయని అగ్నిమాపక అధికారి తెలిపారు. అయితే ముమ్మర గాలింపు చర్యల కోసం ఆపరేషన్‌ను దృష్టిలో ఉంచుకుని, మహమ్మద్ అన్నాస్‌ను గుర్తించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram